

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 27 జనవరి 2026

పేజీలు 16



- పోలీస్ పెరేడ్ మైదానం నందు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్ .
- త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించిన అగ్నిమాపక శాఖ నీటి ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.వేదిక వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించి, జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పి తో కలసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీస్ పెరేడ్ మైదానంలో సందర్శించి , పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభను ఉద్దేశించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అగ్నిమాపక శాఖ వారు నీటితో ప్రదర్శించిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ పోలీస్ శాఖ వారి డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన పోలీసు జాగిలాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి.

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్



5 లో





## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు ప్రారంభం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరుగనున్న ఈ తెప్పోత్సవాల్లో మొదటి రోజు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ కోదండరామస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. మొదటిరోజు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామ



స్వామివారు తెప్పపై పుష్కరిణిలో విహరించారు. మొత్తం ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం

మిగతా 2లో..

## వేగంగా నగరంలో రోడ్డు విస్తరణ పనులు

### పనులు పరిశీలించిన కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**

చిత్తూరు నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని, ఆ మేరకు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్, ఎమ్మెల్యే.. నగరపాలక అధికారులతో

మిగతా 2లో..






## అంతా మా ఇష్టం అంటున్న వెలుగు సిబ్బంది

### ‘10.30 వరకు జెండా ఎగరేయని వెలుగు కార్యాలయం’

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలంలో ఉన్నటువంటి వెలుగు కార్యాలయంలో సోమవారం గణతంత్ర వేడుకలు నిర్వహించకపోవడం చాలా బాధాకరం. వెలుగు ఏపీఎం సీసీలు కనీసం కార్యాలయానికి హాజరు కాకపోవడం విలేకరులు ప్రశ్నించడంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు మొక్కుబడిగా అకౌంటెంట్ పతాక ఆవిష్కరణ చేయడం చాలా బాధాకరమైన సంఘటన సోమవారం వెలుగు కార్యాలయంలో చోటు చేసుకున్నది. చివరికి ఎంపీడీవో ఆవేదన మేరకు పదిన్నరకి జెండా ఎగరేసిన వెలుగు అకౌంటెంట్.

## సూళ్లూరుపేట గణతంత్ర వేడుకల్లో ప్రైవేటు వ్యక్తి పెత్తనం



2 లో

సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్న గణతంత్ర వేడుకల్లో ఓ ప్రవేటు వ్యక్తి ప్రవర్తిస్తున్న తీరుపై అధికారులు ఆశ్చర్య పోయే విధంగా షాడో ఆర్టీఓ పెత్తనం ఏంటి అన్నదాని మీద గుస, గుసలు, వినిపిస్తున్నాయి.



8 లో

## భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యంగా సంస్కరణలు

టీటీడీలో వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తూ, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని గణతంత్ర దినోత్సవ వేడకల్లో టీటీడీ టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు.

## రైతులు నానో యూరియాను వాడండి

**పుంగనూరు మేజర్ న్యూస్:** యూరియా అధిక వినియోగాన్ని తగ్గించి రైతులు నెమ్మదిగా నానో యూరియా , నానో డి ఎ పి వాడాలని సోమవారం ఏడిఏ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . నానో యూరియా వినియోగం వల్ల పంటకు సామర్థ్యం 80% ఉంటుందని , కానీ యూరియా వినియోగ సామర్థ్యం కేవలం 30-40%. ఉంటుంద న్నారు. ఎకరానికి నానో యూరియా 500 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి నాప్ సాక్ స్ప్రేయర్‌తో పిచికారీ చేయాలని పంట నాటిన 20 రోజుల తర్వాత మొదటి పిచికారీ , 45 రోజుల తర్వాత రెండవ పిచికారీ చేయాలన్నారు, గ్రాన్యులర్ యూరియాతో పోలిస్తే నానో యూరియా చాలా ప్రభావవంతంగా ఉంటుందన్నారు. రసా యన ఎరువులు , సస్యరక్షణ రసాయనాలను ఉపయోగించే టప్పుడు వ్యవసా య అధికారులు , ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జ్‌ల సలహా తీసుకోవాలి అన్నారు.

## వేగంగా నగరంలో రోడ్ల విస్తరణ పనులు

మొదటిపేజీ తరువాయి



కలిసి పలమనేరు రోడ్డు, సాంబయ్య కండిగలో జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ మ్యాపులను పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని, ఆ మేరకు ఆక్రమణలు తొలగిం చాలన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం లేకుండా విద్యుత్ స్తంభాలను వేగంగా మార్పించాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అనంతరం సాంబయ్య కండిగ రోడ్డు పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిం చారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, ఎంహెచ్వో డా.లోకేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి





కల్పించారు. అదేవిధంగా మంగళ వారం శ్రీ పార్థసారథి స్వామివారు తెప్పలపై ఐదు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ సూపరింటెండెంట్ ముని శంకరణ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణిలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్దపంజాణి మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీ, తహసిల్దారు వారి కార్యాలయంలో తాసిల్దార్ హనుమంతు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మారెప్ప ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయతీ పరిధి లో రాష్ట్ర మొదలియార్ కార్పొ రేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుక లను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడపనూరు, చెక్కునత్తం, కనమ పచార్లపల్లి, అడవి ములకలపల్లి ప్రాథమిక పాఠశాల లు, చెక్కునత్తం సచివాలయంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మండలయువత అధ్యక్షులు కనకరాజు,పార్టీ అధ్యక్షులు బీరప్ప, బూత్ ఇంచార్జి లు వినోద్, బాలు, కమిటీ సభ్యులు శరవణ, హరికృష్ణ, చంద్రబాబు, మాదేశ్, వెంకటాచలం, గోపి, రమేష్, రామస్వామి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలతో ముందుకు సాగుతున్న భారతం

### - సీఎన్ఆర్ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ లోకేష్ మాట్లాడుతూ, జనవరి 26 భారతదేశ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని తెలిపారు. ఈ రోజునే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారత్ ఒక సార్వభౌమ ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచానికి పరిచయమైందన్నారు.మన రాజ్యాంగం పౌరులకు హక్కులతో పాటు కర్తవ్యాలు, విధుల ను కూడా అందించిందని, ఐక్యత, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలతోనే దేశం ముందుకు సాగుతుందన్నారు. యువత ఈ విలువలను ఆచరించి దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమాల్లో ఎన్సీసీ విద్యార్థులు ప్రదర్శించిన గౌరవ వందన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శిస్తు, క్రమశిక్షణతో సాగిన వారి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు చంద్రశేఖర్ నాయుడు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## సూళ్లూరుపేట గణతంత్ర వేడుకల్లో ప్రవేటు వ్యక్తి పెత్తనం



**తడ, మేజర్‌న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ పరిధిలోని సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పండగలా నిర్వహిస్తున్న 77 వ గణతంత్ర వేడుకల్లో ఓ ప్రవేటు వ్యక్తి ప్రవర్తిస్తున్న తీరుపై డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో ఉన్న అధికారులు ఆశ్చర్య పోయే విధంగా షాడో ఆర్టీఓ పెత్తనం ఏంటి అన్నదాని మీద గుస , గుసలు, వినిపిస్తున్నాయి. అయితే సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ దగ్గర్లో ఉన్న మండలాల అధికారులు మాత్రం ఆ ప్రవేటు వ్యక్తి ఎవరు అన్నది తెలుసు, కాని మిగిలిన మండలాల అధికారులకు తెలియక పోవడంతో చర్చ బాగానే నడిచింది. ఈ షాడో ఆర్టి ఓ ' సూళ్లూరుపేట రెవిన్యూ అధికారికి బందువా లేక ఆమె ఏర్పాటు చేసుకున్న ప్రవేటు ఉద్యోగా. అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి . సాధారణంగా రాజకీయ నాయకులు ప్రవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకుంటేనే ఆ నాయుకులపై పలు విమర్శలు వినవస్తున్నాయి. అదే ఒక అధికారి ఏర్పాటు చేసుకుంటే వచ్చే విమర్శలు ఏ విదంగా ఉంటాయి. అందులో ప్రభుత్వ అధికారులు ఉన్న స్టేజీ పైన పోటోలో కనిపించే ప్రవేటు వ్యక్తి అధికారులపై పెత్తనం చేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## పెద్దపంజాణిలో వాహనాల తనిఖీ

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని పెద్దపంజాణి ఎస్సై మారెప్ప అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం సాయంత్రం తన సిబ్బందితో వాహనాలను తనిఖీలు నిర్వ హించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలను లైసెన్స్,ఆర్ సి లేకుండా నడపరాదని అదేవిధంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను, సీట్ బెల్ట్ లేకుండా కార్లను నడపరాదని తనిఖీలలో భాగంగా డ్రైవర్లను హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడంపై అవగాహన కల్పించారు.

## గరిగలపల్లి గ్రామంలో కనికలమ్మకు ప్రత్యేక పూజలు



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పాత వెంకటాపురం పంచాయతీ గరిగలపల్లి గ్రామంలో కనికలమ్మకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని మహిళలు, గ్రామపెద్దలు, యువకులు పంబ వాయిద్యాల నడుమ గ్రామంలోని మహిళలు పొంగళ్ళు పెట్టి ఏనుగులు గుర్రాలు ఆలయంలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజలకు గరిగలపల్లె గ్రామస్తులు, బెంగళూరు వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు సిఐ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఏఎస్ఐ అశ్వత్ నారాయణ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా పోలీస్ సిబ్బంది నిర్వహించారు. అలాగే పట్టణంలోని ఎం.ఆర్.ఓ ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్ , మునిసిపల్ ఆఫీస్ అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బసవరాజు ఉన్నత పాఠశాల నందు స్కూల్ చైర్మన్ వెంకటరమణ బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీశ్ రాజు ఎంఈఓ నటరాజ రెడ్డి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు స్వతంత్రం రావటానికి పాటుపడ్డ అమరవీరుల గురించి విద్యార్థులకు తెలియజేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి, డాక్టర్ శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భముగా ఈ సంవత్సరము బ్యాంకు రూ.4,460 కోట్లు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని అందులో రూ.1,260 కోట్లు డిపాజిట్లు మరియు రూ.3,200 కోట్లు వ్యవసాయ వ్యవసాయేతర ఋణాలు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో బ్యాంకు జి యం లు, ఇ. మనోహర్ గౌడ్ , జె. యం. లిల్లీ కేథరిన్ డి జి యం కె. వెంకటాచాలపతి, ఏజియం, యం. సురేష్ బాబు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడల వాడల రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలంలోని అన్నీ ప్రభుత్వ కార్యాల యాల్లో, పంచాయతీల సచివాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఇలా వాడవాడల 77 వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో,పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో,ఎంపిడిఓ కార్యలయం నందు జడ్పీటీసీ సభ్యురాలు ఎంపిడిఓ ప్రమీలరాణి ఆధ్వర్యంలో,వెలుగు కార్యాలయం నందు ఏ.పి.యం హేమ మాలిని ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా,ఏవో అన్నపూర్ణ రావు,వెలుగు సీసీలు,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి పాలాభిషేకంతో పాటు భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు . ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి విశ్రాంత ఎయిర్ ఫోర్స్ సార్జెంట్ ఎస్ దేవరాజ్ (64) హఠాన్మరణం చెందారు. చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని బాలాజీనగర్ లేఅవుట్లో నివాసం ఉంటున్న దేవరాజ్ సోమవారం వేకువజామున గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు 108 అంబులెన్సుకు సమాచారమిచ్చినా స్పందించకపోవడంతో హుటాహుటిన ఆయనను కారులో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితిని గమనించిన సోదరి సరళ ఆయనకు కారులోనే సీపీఆర్ సైతం చేస్తూ వచ్చారు. అయినా ఫలితం దకలేదు, అప్పటికే ఆయన తుది శ్వాస విడిచినటుల వైద్యాలు నిర్ధారించారు.

**ఆ కుటుంబంలో రెండు రోజుల వ్యవధిలోనే మరో విషాదం...**

దేవరాజుల కుటుంబంలో రెండు రోజులలో పెనువిషాదాలు జరగడం ఆశ్చర్యకరం. వాస్తవానికి దేవరాజ్ అక్క భర్త దేనియల్ శనివారం ఉదయం హఠాన్మరణం చెందారు. తన సోదరికి వెన్నంటి ఉండి కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియలలో పాల్గొని అంతాతానై చూసుకున్నాడు. తానున్నానంటూ తన సోదరి కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పాడు. సోమవారం వేకువజామున ఉన్నఫలంగా గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచాడు. దీంతో విషాదం వెంట విషాదం జరగడంతో ఆ కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో తల్లడిల్లిపోతోంది. ఆయన స్విమ్స్ కాంప్లెక్స్ లో ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేసి, రైఫిల్ షూటింగ్ లో పలువురికి శిక్షణ ఇచ్చారు. ఆయన వద్ద శిక్షణ పొందిన ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి పతకాలు సైతం సాధించారు.

## న్యాయానికి సజీవ సాక్ష్యమే భారత రాజ్యాంగం

**– సీనియర్ సివిల్ జడ్జ్ ఆదినారాయణ**



**పలమనేరు, మేజర్ న్యూస్:** కోట్లాది భారతీయుల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యమే భారత రాజ్యాంగం అని పలమనేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఆదినారాయణ పేర్కొన్నారు. ఆయన సోమవారం పలమనేరు కోర్టు కాంప్లెక్స్ నందు జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అతి పెద్ద రాజ్యాంగం అని మన రాజ్యాంగం ద్వారా భారతదేశంలోని ప్రతి పౌరుడు మత, కుల, లింగ భేదం లేకుండా సమాన హక్కులు పొందవచ్చు అన్నారు. ఆర్టికల్ 14,19,21 ద్వారా మనకు గొప్ప హక్కులు కల్పించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మనం బాధ్యతతో మెలిగి హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. భారతదేశ పౌరులుగా మనం మన రాజ్యాంగాన్ని భారత దేశ పరువు ప్రతిష్టలను ప్రపంచ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మెజిస్ట్రేట్ రాధమ్మ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సునీల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, సీనియర్ న్యాయ వాదులు పరమాశివప్ప, లక్ష్మీపతి, మోహన్ రెడ్డి, రాజా రెడ్డి, మహిళా న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు




**తడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న అన్నీ ప్రభుత్వ కార్యాలయలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఎంపీడీవో శేఖర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. 1950 జనవరి 26న బ్రిటీషు కాలంనాటి చట్టాల స్థానంలో, మన స్వంత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు.ఇక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే నేడు దేశంలో చట్టబద్ధమైన పాలన సాగుతోంది. ప్రపంచం గర్వించేలా భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ కెలవి రఘు రెడ్డి మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నవారు.

## వైభవంగా శ్రీకాళహస్తి ఎంజిఎం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీ కాళహస్తి పట్టణం ఎంజీఎం గ్రూప్ సంస్థలు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి చుట్టుపక్కల ప్రాంతాల నుండి విద్యార్థులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్ర మాజీ మంత్రి, రాజమండ్రి పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, రాష్ట్ర మంత్రి పెందుర్తి వెంకటేష్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజిఎం విద్యాసంస్థలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం గా విద్యా సంస్థల ఆవరణలో సోమవారం జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు నందమూరి తారక రామారావు కూతురు కేంద్ర మాజీ మంత్రి, పార్లమెంటరీ కమిటీ ఎం పవర్మెంట్ ఆఫ్ ఉమెన్ చైర్ పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిథిగాను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవహారాల శాఖ మంత్రి పెందుర్తి వెంకటేష్ అతిథిగాను, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షులుగాను, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మొదటగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం అనంతరం ఎంజీఎం విల్లాలో సేదతీరి ఎంజీఎం విద్యా సంస్థలు ఆవరణలో జరిగిన సిల్వర్ జూబిలీ వేడుక కార్యక్రమానికి హాజరయ్యారు. పురందేశ్వరి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం విద్యా సంస్థలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రావడం జరిగిందని శ్రీకాళహస్తిలో విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంజీఎం సంస్థ ఒక బ్రాండ్ గా నిలిచిందని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు, కొత్త కొత్త వ్యవస్థలను ఎన్నో స్థాపించాలనే ఆశ భావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవహారాల శాఖ మంత్రి, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ ఐశ్వర్య లక్ష్మీ బాబాయ్ పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం సంస్థలు ఇంత గొప్ప ఉన్నత స్థానంలో ఎప్పటికీ విరాజిల్లుతూ పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు రాబోయే రోజుల్లో కావాల్సిన సహాయ, సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విదేశాలలో స్థిరపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా శ్రీకాళహస్తిలో పలు సంస్థలను స్థాపించి తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే పట్టుదలతో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. 2001లో మా నాన్న దివంగత నేత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి దివంగత నేత చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు లచే స్థాపించిన ఈ విద్యా సంస్థలు 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఈరోజు సిల్వర్ జూబ్లీ వేడుకలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందని గుడ్లూరు మయూర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ , ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ ఐశ్వర్య లక్ష్మీ, ఎంజీఎం విద్యా సంస్థ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా గణతంత్ర వేడుకలు



**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలో సందడి చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.మొలకలపూడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేఖర్,చిట్టమూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగయ్య, యాకసిరి పంచాయతీ ఎన్ఎస్ఎస్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భజురుల్లాలు జాతీయ జెండాను ఎగురవేశారు.మొలకలపూడి ఉన్నత పాఠశాల నామ ఫలకం,సరస్వతి విగ్రహం,గేట్ రంగులకు గాను స్థానిక తేదేపా నాయకులు దొడ్డగ వెంకట రమణయ్య, సుంకర కృష్ణ యాదవ్,జనసేన నాయకులు టక్కోలు శేఖర్ లు 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని స్థానిక పెద్దలు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. చిట్టమూరు సచివాలయం,పిపిఎస్,జిఎంఎన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు నూతనంగా నిర్మించిన కళావేదికను ప్రారంభించి,విద్యార్థుల ఆట వస్తువులకు 10వేలు,మ్యాక్స్ ల్యాబ్ కు మరో 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీదూరు కోటయ్య,పిపిఎస్ చైర్మన్ గుండుబోయినకస్తూరయ్య, నాయకులు గోపాల్ నాయుడు, జడ్పీటీసీ చిప్పల వెంకటయ్య,మేరిగల మధు యాదవ్,పిట్టి రవికుమార్, వేగూరు గోపాలయ్య,ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 28నుంచి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ వేదికగా రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించనున్నామని తెలియజేశారు. అన్ని శాఖ సమన్వయంతో స్పోర్ట్స్ మీట్ 2025-26ను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని పలు కళాశాలల నుంచి సుమారు 1500మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులకు వసతి, రవాణా, భద్రత, వైద్య సౌకర్యాలుతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేశారు.

## వాకాడులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాకాడు మండల పరిషత్ కార్యాలయం లోని 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ మువ్వల జెండాను ఎంపీడీవో సాయి ప్రసాద్ ఘనంగా ఎగురవేశారు. అదే విధంగా మండల తాసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పోలీస్ స్టేషన్, దుగ్గరాజపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు, అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ నాటి త్యాగ ఫలాలే స్వాతంత్రం వచ్చిందని, జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నుండి గణతంత్ర దినోత్సవం ను ఘనంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. జండా కార్యక్రమం అనంతరం పిల్లలకు బహుమతులు, చాక్లెట్లు అందజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి కార్యాలయంలోనూ ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం నందు ఎంఈఓ కార్యాలయం నందు వెలుగు కార్యాలయం నందు ఎంపీపీ ముగసాల రెడ్డెప్ప ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.పోలీస్ స్టేషన్ నందు యస్ ఐ చందనప్రియ త్రివర్ణ పతాకాని ఎగురవేసి జరుపుకున్నారు మండల రెవెన్యూ కార్యాలయం నందు తహసీల్దార్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ చేసే వృత్తిని దైవంగా భావించి, మన వద్దకు వచ్చిన రైతులకు సత్వర న్యాయం కల్పించాలని, తద్వారా అభివృద్ధి వైపు నడవాలని తహసీల్దార్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ, వి ఆర్ ఓ రాజేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి ఆర్డీఓ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ గొప్పతనాన్ని స్మరిస్తూ, కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాను ప్రకాష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు...** రోటరీక్లబ్‌లో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాని ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పసుపులేటి. పార్థసారథి, సెక్రటరీ పి.సుధాకర్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. భరతమాత...ముద్దు బిడ్డలు శ్రీకాళహస్తిలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిద్దార్థఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో చిన్నారులు భరతమాత, జాతీయ నాయకుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాలలో యూకేజీ చదువుతున్న శిరీష, సోహాన్‌ల కుమార్తె చిన్నారి సూఫియా భరతమాత వేషధారణతో గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువగా మరికొందరు చిన్నారులు భరతమాత ముద్దు బిడ్డలైన గాంధీజీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ వేషధారణలో ఆకట్టుకున్నారు. శ్రీకాళహస్తి ముదిరాజ సంఘం ఆధ్వర్యంలో పూడి శాసమనాయుడు కండ్రిక పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లమ కన్నయ్య ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు మీనాల్ కరుణాకరన్ స్వచ్ఛభారత్ గ్రీనాభజటర్ దీనదాలు, మునిమస్థాన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. జాతీయ జెండాకు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్‌చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ జెండా వందనం చేశారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి యొక్క పౌరుని బాధ్యత అని చెప్పారు. మత సామరస్యం, సోదరభావం, జాతీయఐక్యతతోనే దేశఅభివృద్ధి సాధ్యమన్నారు. అంతకుముందు బోత్ హాస్పిటల్ వద్దనున్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు. నాయకులకు స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే నగరంలోని మదర్ మసీదులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా



పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, ఎస్.కె. బాబు, నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శైలజకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వం స్కూల్‌కు చెందిన శైలజకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. మిడత బంగిమలో విశేష ప్రతిభ ప్రదర్శించిన



శైలజకు ఈ గౌరవం దక్కింది. ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఏపీ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శైలజకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రకృతిలో జీవించే మిడతల చలనం, వేగం, సౌందర్యాన్ని ఆధారంగా తీసుకొని రూపొందిన మిడత బంగిమ, మన పూర్వీకుల కళా దృష్టిని తెలియజేస్తుందన్నారు. ఈ బంగిమ ద్వారా శరీర చలనం, సమతుల్యత, సృజనాత్మకత, శారీరక నైపుణ్యం వ్యక్తమవుతాయిని తెలిపారు. అనంతరం తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అరుదైన ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడం అభినందనీయ మన్నారు. ఇంతటి ఘనతను సాధించిన శైలజ యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్కే విమల, జగదీశ్వర్ రెడ్డి, బాస్సల్ చైర్మన్ శంకర్ నారాయణ రెడ్డి, యూత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కరించాలని మండల సర్వేయ



ర్లు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సోమవారం ఉదయం రెవెన్యూకార్యాలయంఎదుట మండలంలోని గ్రామ సర్వేయర్లు సమస్యలను పరిష్కరించాలని నిరసనవ్యక్తం చేశారు. సర్వేయర్ల సంఘం ప్రతినిధి విశాలాక్షి మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుండి ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు నిర్వహిస్తున్నారన్నారు. అయితే వారిలో బీటెక్, ఎంటెక్ చదువుకుని వచ్చారని వారిని డిప్లమా క్వాలిఫికేషన్ గానే పరిగణిస్తున్నారని అలా కాకుండా మిగతా ఉద్యోగుల్లా గుర్తించి పే స్కేల్‌ను పెంచి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు మధుసూదన్, అరుణ్‌కుమార్, భార్గవి, శ్రీహరి, అచ్చుత్, తరుణ్ పాల్గొన్నారు.

## రోహిత్‌కు ఉత్తమ వైద్యుని అవార్డు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న జేమ్స్ రోహిత్ ప్రజలకు వైద్య వృత్తిలో ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ వైద్యునిగా ప్రకటించింది. గణతంత్ర వేడుకలలో భాగంగా సోమవారం తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా జేమ్స్ రోహిత్ ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు. ఈ అవార్డు రావడంతో సిబ్బంది, ప్రజలు, నాయకులు, అభిమానులు వైద్యునికి శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.



## టీటీడీ పరిపాలనా భవనంలో మువ్వన్నెల జెండా రెపరెపలు

**31 మంది అధికారులు, 266 మంది ఉద్యోగులకు**
**శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం**
**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలో భారత గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇక్కడి పరేడ్ మైదానంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. టీటీడీ భద్రతా సిబ్బంది చేసిన కవాతు ఆకట్టుకుంది. ఏవిఎస్వో శ్రీనివాసరావు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. అనంతరం టీటీడీ ఈఓ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 31 మంది అధికారులు, 266 మంది ఉద్యోగులకు, ఎస్వీబీసీలో7మంది ఉద్యోగులకు 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంస సాపత్రం అందజేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు...** సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థినులు “ బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవం బహు రూపదారునికి బ్రహ్మోత్సవం ఆదరో పాదరో అప్సరో గణమ సమరస భావన భారత సామ్రాజ్య, దేశభక్తి గీతాలకు చక్కటి నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకు రాలు డా.వి.కృష్ణవేణి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు వి.రమేశ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

**ప్రత్యేక ఆకర్షణగా టీటీడి జాగిలాల ప్రదర్శన...** టీటీడీ నిఘా, భద్రత విభాగం ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి అప్పరావు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన







జరిగింది. విరాట్, బిందు, ఇందు, షైని, గిరి, రాణి, జోన్‌బ్యూటీ అనే జాగిలాలు పాల్గొన్నాయి. ఇందులో గ్రూప్ డ్రిల్, పేలుడు పదార్థాలను, మాదకద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, వస్తువులను జాగ్రత్తగా కాపాడడం, పారిపోతున్న సంఘ విద్రోహులను గుర్తించి నిలువరించడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి.

**అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు...** అగ్నిమాపక సిబ్బంది తమ విన్యాసాలతో అగ్ని ప్రమాదాలపై అవగాహన, ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలి, తదితర అంశాలను వివరించారు. నీటితో త్రివర్ణ పతాకం గుర్తుతో నిర్వహించిన ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గణతంత్ర వేడుకల్లో అదనపుఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డుసభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, జెఈఓలు వి.వీరబ్రహ్మం, డా.ఏ.శరత్, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజి, సిఇ సత్యనారాయణ, ఇంఛార్జి డిఎల్వో సుబ్బానాయుడు, అదనపు సివిఎస్వో శివకుమార్ రెడ్డి, డిఎఫ్వో డి.ఫణికుమార్ నాయుడు, సిపిఆర్వో డా.టి.రవి అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయానికి సజీవ సాక్ష్యమే భారత రాజ్యాంగం

**సీనియర్ సివిల్ జడ్జ్ ఆదినారాయణ**

**పలమనేరు మేజర్‌న్యూస్:** కోట్లాది భారతీయుల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యమే భారత రాజ్యాంగం అని పలమనేరు సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్) ఆదినారాయణ పేర్కొన్నారు. ఆయన సోమవారం



పలమనేరు కోర్టు కాంప్లెక్స్‌లో జాతీయజెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అతిపెద్ద రాజ్యాంగం అని మన రాజ్యాంగం ద్వారా భారతదేశంలోని ప్రతి పౌరుడు మత, కుల, లింగ బేధం లేకుండా సమాన హక్కులు పొందవచ్చు అన్నారు. ఆర్టికల్ 14,19,21 ద్వారా మనకు గొప్ప హక్కులు కల్పించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మనం బాధ్యతతో మెలిగి హక్కులను సాధించు కోవచ్చు అన్నారు. భారతదేశ పౌరులుగా మనం మన రాజ్యాంగాన్ని భారత దేశ పరువు ప్రతిష్టలను ప్రపంచ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మెజిస్ట్రేట్ రాధమ్మ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సునీల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, సీనియర్ న్యాయ వాదులు పరామశివప్ప, లక్ష్మిపతి, మోహన్ రెడ్డి, రాజా రెడ్డి, మహిళా న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.వేదిక వద్దకు చేరుకున్న కలెక్టర్‌కు ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ గావించి, జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో పోలీస్ పెరేడ్ మైదానంలో సందర్శించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభను ఉద్దేశించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అగ్నిమాపక శాఖ వారు నీటితో ప్రదర్శించిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ పోలీస్ శాఖ వారి డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీస్



పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన పోలీసు జాగిలాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి.

**ప్రభుత్వ అభివృద్ధి పథకాలను తెలిపే శకటాల ప్రదర్శన**

వ్యవసాయ ఉద్యానశాఖ, పరిశ్రమల శాఖ ఏపిఐఐసి, విద్యాశాఖ, తిరుపతి నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ, ప్రజారవాణాశాఖ, పోలీస్‌శాఖ, వైద్యశాఖ, అగ్నిమాపక శాఖపై శకటాలను ప్రదర్శించారు. వీటిలో మొదటి బహుమతి విద్యుత్‌శాఖ, రెండో బహుమతి వ్యవసాయ ఉద్యానశాఖ, మూడో బహుమతి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కైవసం చేసుకున్నాయి.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కళారూపాలు...** విద్యాశాఖ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎస్‌ఓఎస్ చిల్డ్రన్స్ స్కూల్, ఏర్పేడు-నమోనమో భారతావని, విద్యాస్ స్కూల్, మంగాపురం- ఇదే ఇదే భారతం ఇలలో పూల రథం, ఎం.యుపిఏపి బి.సి వెల్ఫేర్ (బాలికలు)- తిరుపతి -మా గూడెం దింసారే దింసారే పిలిచాయి, శ్రీ చైతన్య స్కూల్, తిరుపతి- వేదాలు మోగే వేళ ఈనేలే వెలిసింది, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఈఎస్ (బాలికలు)- తిరుపతి)- లంబాడీ సాంగ్ తయ్యంతత్తయ్యం, ఎంజీఎం ఎంసిహెచ్ ఎస్ తిరుపతి- వేగేళ్ళ గుమ్మడి నెమలాతల సుందరి ఓ వెన్నెల జాబిలి, భాష్యం స్కూల్, తిరుపతి - పవిత్ర దాత్రి ముద్దుబిడ్డ, అక్షరధామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చంద్రగిరి - కళ్ళు తుడుచుకుని రొమ్ము విరుచుకొని సగర్వంగా చూడండి మీ ముందున్నది స్వేచ్ఛ పాటలపై విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. వీటిలో మొదటి బహుమతి శ్రీ చైతన్య పాఠశాల- తిరుపతి, రెండో బహుమతి నూూూ చిల్డ్రన్స్ స్కూల్- ఏర్పేడు, మూడో బహుమతి అక్షరధామ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ - చంద్రగిరిలకు వచ్చాయి. మిగిలిన పాఠశాలలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు



సిబ్బంది సుమారు 400 మందికి ప్రశంసా పత్రాలను, పోలీస్ మెడల్స్‌ను జిల్లా కలెక్టర్ అందించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న రాజంపేట తాలూకా ఉర్లగట్టుపాడుకు చెందిన రామలింగరాజు కుమారుడు రాధాకృష్ణమరాజును జిల్లా కలెక్టర్ దుశ్శాలువాతో సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షిలతో కలిసి పరిశీలించగా, డిఆర్‌ఓ నరసింహులు, ఆర్‌డిఓలు తిరుపతి, శ్రీకాళహస్తి రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి తదితర జిల్లా అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ వివరాలు**

పశుసంవర్ధక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ, పట్టు పరిశ్రమల శాఖ, మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నైపుణ్య అభివృద్ధి సంస్థ, డిఆర్‌డిఎ, మెప్మా, చేనేత జౌళి శాఖ, పోలీస్





శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్టాల్స్ విభాగంలో మొదటి బహుమతి పశు సంవర్ధకశాఖ, రెండవ బహుమతి మత్స్య శాఖ, మూడవ బహుమతి ఐసిడిఎస్ శాఖలకు లభించాయి. డాగ్ షోకు ప్రత్యేక బహుమతి లభించింది. గ్రామీణ అభివృద్ధి సంస్థ-వెలుగు, తిరుపతి ద్వారా 9202 సంఘాలలోని 41,934 మంది స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు బ్యాంకు లింకేజీ , శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్దిదారులకు 410కోట్ల60లక్షల రూపాయల మెగా చెక్కును పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 3814 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా 517 కోట్ల 12 లక్షల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా జడ్జి రామచంద్రుడు, తిరుపతి, చంద్రగిరి,నగరి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్రహస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి పరసారత్నం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగి మహమ్మద్ ఆసిఫ్‌కు పురస్కారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీలో రెవిన్యూ ఆఫీసర్ (ఆర్.ఓ)గా పనిచేస్తున్న జీ.మహమ్మద్ ఆసిఫ్‌కు ఉత్తమ పురస్కారం లభించింది.చిత్తూరులో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చేతుల మీదుగా సోమవారం జీ.మహమ్మద్ ఆసిఫ్ పురస్కారాన్ని అందుకున్నారు. తాడిపత్రి నుండి పది నెలల క్రితం బదిలీపై ప్రమోషన్ మీద కుప్పంకు వచ్చిన ఈయన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాలతో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపడంతో ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇతనికి అవార్డు రావడంపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.





# డిఎఫ్ఓ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కపిలతీర్థం సమీపంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయం ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా జెండా ఎగురవేసి వందనం చేశారు.అనంతరం కార్యాలయం ప్రాంగణం నందు సిసిఎఫ్ సెల్వంతో కలిసి కదంబ చెట్ల మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

**సుదర్శన్ రెడ్డికి కలెక్టర్‌చే ప్రశంసా పత్రం...** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖలో అటవీ మరియు వన్యప్రాణ సంరక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరచిన తిరుపతి సర్కిల్ అటవీ క్షేత్ర అధికారి (ఎఫ్ఆర్ఓ) బి.సుదర్శన్ రెడ్డికి కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.






# మహిళ వర్సిటీలో గణతంత్ర వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీలో సోమవారం జరిగిన కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉష హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. విసి ఉమ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా నేడు ఈస్వేచ్ఛను మనమందరం అనుభవిస్తున్నామని, ప్రతి ఒక్కరు భారతదేశం ఔన్నత్యాన్ని కాపాడుతూ కట్టుబడి ఉండేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి ప్రొఫెసర్ జి.సారా సరోజినీ, వివిధ విభాగాల డీన్లు, విభాగ అధిపతులు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో...**

శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భాగంలో మాట్లాడటం నాకు ఎంతో గౌరవంగా ఉందని, ఎందుకంటే గణతంత్రం క్రీడలు రెండూ ఒకే భావాన్ని ప్రతిబింబిస్తాయిన్నారు. క్రమశిక్షణ, న్యాయబద్ధత, సమాన అవకాశం, ఐక్యత. క్రీడా మైదానంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశమే ఉంటుందన్నారు. గెలుపు ఓటములు కష్టపడి సాధించిన ఫలితాలే, దేశ నిర్మాణంలో క్రీడల పాత్ర ఎంతో కీలకం, శారీరకంగా దృఢమైన యువతే దేశానికి బలమైన పునాదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఎల్లప్పుడూ మార్గదర్శకత్వం అందిస్తున్న శిక్షకులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిద్దాం, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుందాం, భారతదేశ అభివృద్ధికి అంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్. తోట వాసుదేవ్, డిఎస్డిఓ శశిధర్, కోచులు ప్రేమ్ నాథ్, చక్రవర్తి, లక్ష్మీ, కరుణ, వినోద్, హిందూజా, ఇయాజ్ పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు వెళదాం

– ప్రిన్సిపాల్ శైలజా కుమారి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలంతో నేడు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతున్నామని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళదామని బృందావన్ సెకండరీ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజా కుమారి తెలిపారు. సోమవారం నగరం లోని స్థానిక సంతపేట నాగలమ్మ గుడి సమీపాన ఉన్న బృందావన్ సీనియర్ సెకండరీ కళాశాలలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహనుభావుల త్యాగాల స్ఫూర్తితో.. రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా సాధనను చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

– మహాత్మునికి నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో 77వ గణతంత్ర్యదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ వేడుకలకు తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. జాతీయ మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన తరువాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడకు చేరుకున్న వేద పాఠశాల పిల్లలతో పాటు క్రీడా మైదానంలోని క్రీడాకారులు, వాకర్స్‌కు స్వీట్లు పంపిణీ చేశారు. అతిపెద్ద జాతీయ జెండాకు వందనం సమర్పించి స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన మహాత్ముల పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల గురువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ వేదికగా గత రెండు రోజులుగా జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, సహాయ కార్యదర్శి భగత్ రవి ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ప్రకటించారు. జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షకార్యదర్శులుగా పవిత్ర, అక్బర్ ఎన్నికకాగా ఉపాధ్యక్షులుగా అశోక్ కుమార్, వినోద్, తేజ, రవీంద్ర, అనితతో పాటు 21మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే రెండు సంవత్సరాలలో చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి 12 తీర్మానాలు ఆమోదించారు. విద్యార్థుల సమస్యలపై అహర్నిషలు పోరాడుతామని ఎంపికైన సభ్యులు ప్రతినభూనారు.

## అసత్య ప్రచారాలు ఆపాలి

– అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మహిళా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

–నియోజకవర్గ అభివృద్ధికి తండ్రి వద్ద సలహాలు తీసుకుంటే తప్పేంటి..?

–కోట్లాది రూపాయలతో నియోజక వర్గ అభివృద్ధి కృషి చేస్తున్న ఎమ్మెల్యేలి

– టీడీపి నేత కట్టా వెంకటరమణారెడ్డిలి



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న యువ మహిళా ఎమ్మెల్యే డాక్టర్ నెల విజయశ్రీపై కొందరు ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలు ఆపాలని టిడిపి నేత కట్టా రమణ వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వైద్య వృత్తిలో ఉంటూ రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెవలల విజయశ్రీ నియోజకవర్గ అభివృద్ధికై ఆమె తండ్రి అయిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే,మాజీ టీటీడీ బోర్డు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం సలహాలు తీసుకుంటే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన ఓటమి లేని నాయకుడు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అని అన్నారు.ఆయన సూచనలు, సలహాలు నియోజకవర్గ అభివృద్ధికి అవసరం అన్నారు.పార్టీ విజయానికి ఎవరు పని చేశారు, ఎవరు చేయలేదు అన్న విషయాలు నెలవల సుబ్రహ్మణ్యం తెలుసని అన్నారు.అవినీతి మరకలేని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పై ఒక పత్రిక తోపాటు కొందరు ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాల్లో వాస్తవం లేదన్నారు.ఎమ్మెల్యే అవినీతికి పాల్పడ్డట్టు ఎవరైనా రుజువు చేయగలరా అని ప్రశ్నించారు. సులూరుపేట నియోజకవర్గ కేంద్రంలో గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట కార్యక్రమాలు, మండల కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాల నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కూటమి పార్టీ నాయకులను ఏకం చేసుకుని,నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా,పార్టీ పటిష్టతకు పాటుపడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నంబర్ వన్ స్థానంలోకి వెళ్లేందుకు కార్యకర్తలమంతా పట్టుదలతో కృషి చేసి పని చేస్తామని తెలియజేశారు.

# నగర పాలక సంస్థలు ఘనంగా గణతంత్ర వేడుకలు

– జెండా ఆవిష్కరించిన కమిషనర్ పి నరసింహ ప్రసాద్

– పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో భారత 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నగరపాలక కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. ఎందరో మహనుభావుల త్యాగాల స్ఫూర్తితో రాజ్యాంగ ఆశయాలకు దీటుగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నగరపాలక ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సత్కరించి, ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాల అందించారు. అంతకు ముందు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఏసీపీ నాగేంద్ర, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, కార్పొరేటర్లు ఆప్షన్ సభ్యులు, అశోక్, నళిని, కిరణ్, సయ్యద్, నగరపాలక అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని టిడిపి నాయకులు,ప్రజలు టిడిపి కార్యాలయం వద్ద, కడ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, రెస్కో కార్యాలయం, గాంధీ సర్కిల్ వద్ద కుప్పం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి, వందనం అర్పించారు. ఎంతో మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు భాగస్వాములుగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ, "ఎందరో మహనుభావుల అనేక త్యాగాల ఫలితంగా మనకు ఈ రోజు ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గర్వపూర్వకంగా ఎగురవేయగల సౌభాగ్యం లభించింది. ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మన ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సెల్వ రాజు, రెస్కో చైర్మన్ ప్రతాప్,రాజ్ కుమార్, వెంకటేష్,మాజీ మున్సిపల్ అధ్యక్షులు డాక్టర్ సుధీర్, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ,కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిందాము, జాక్ రహ్మద్, కౌన్సిలర్ సోము, లోకేష్, రెస్కో డైరెక్టర్లు అనసూయ, తిరుమగళ్, టిడిపి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని గణతంత్ర దినోత్సవం ఉత్సవ సందర్భంగా జాతీయ గీతం పాడారు.









తెలిపారు.దేశం కోసం త్యాగాలు చేసిన వీరులకు నివాళులర్పిస్తూ ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశభక్తి నినాదాలతో మార్మోగిన గణతంత్ర దినోత్సవం

**గుడిపాల, మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి.గుడిపాల మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,స్వర్ణ గ్రామం ,పాఠశాలలు,కాలేజీల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పూజారి శ్రీనివాసులు,మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో శిరీష,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ హసన్ భాష,గణపతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్, ప్రభుత్వాసుపత్రిల్లో డాక్టర్లు సంధ్య, రష్మిత,వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధారాణి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్, వసంతాపురం పాఠశాలలో స్థానిక సర్పంచ్ రజనీకాంత్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ప్రతాప్ నాయుడు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఎన్.కొత్తపల్లి ప్రాథమిక వైద్యశాలలో

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని ఎన్.కొత్తపల్లి ప్రాథమిక వైద్యశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డాక్టర్ సుభాష్ రాజ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగ ఆత్మస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా డా. సుభాష్ రాజా మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి అని..గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ జీవిత లక్ష్యం" అని

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు ఘనంగా నిర్వహించుకుని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగంలోని హక్కులను సాధించడంతో పాటు ప్రజలు భాధ్యతగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ పార్థసారథి, ఎంపిడిఓ వీరేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాద్, పరిపాలనాధికారి వేణు ,ఏపీఓ సంధ్యారాణి, సింగిల్ విండో ఛైర్మన్ చిత్రానాయుడు, తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగం శ్రేయస్కరం

– డీఎస్పీ పార్థసారధి

**కుప్పం,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకం వల్ల శ్రేయస్కరమని కుప్పం డీఎస్పీ పార్థసారధి, అర్బన్ సీఐ శంకరయ్య లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డుడి ఆదేశాల మేరకు కుప్పం మండల పరిధిలోని మల్లానూరులో 'ధైర్య స్పర్శ' కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మల్లానూరులో వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడకం వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని తెలిపారు.ప్రత్యేకించి యువత అతివేగంగా, ఫోన్లలో మాట్లాడుతూ వెళ్లడం వంటి కారణాలతో ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని వివరించారు.తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని,అలా



ఇవ్వడం చట్టరీత్యా నేరమని గుర్తుచేశారు.అదేవిధంగా వాహనదారులు రహదారి నియమాల పట్ల అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బాధ్యతగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో గణతంత్ర వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తారక రామ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ఎస్వీయు ఉపకులపతి ఆచార్య తాత నర్సింగరావు, రెక్టార్ ఆచార్య సిహెచ్.అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు పాల్గొని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్-ప్రిన్సిపాల్స్, డీన్లు, డైరెక్టర్లుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. విసి నరసింగరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవ ఆవిరించడానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎందరో మహనీయులు కృషి చేశారని తెలిపారు. నేడు దేశంలో అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్యంగా నిలిచిందని, భిన్నత్వంలో, ఏకత్వం, న్యాయం, స్వేచ్ఛ, మానవత్వం, సమానత్వం, సోదరుభావం, వంటి రాజ్యాంగ ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రాన్ని దేశంలో అత్యంత అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా అభివర్ణించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ – 2047" అనే దార్శనిక లక్ష్యంతో మానవ వనరుల అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల వృద్ధి, ఓడరేవుల వృద్ధి,పారిశ్రామిక విస్తరణ సాంకేతికత ఆధారిత పాలనలో పురోగతిని వివరించారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని, జాతీయ ఐక్యతను బలోపేతం చేయాలని, సమ్మిళిత భారతదేశ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయు అధికారులు అధ్యాపకులు బోధన బోధ నేతర సిబ్బంది, పరిశుద్ధులు విద్యార్థులు ఎన్సిసి క్యాడెట్లు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### నలంద హైస్కూల్లో గణతంత్ర వేడుకలు

కొత్తపల్లి నలంద మార్కులోని నలంద హై స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు ఓబుల వెంకట రమణారెడ్డి, ఓబుల ఆనంద రెడ్డి హాజరై 100 అడుగుల పొడవైన జాతీయ జెండాను ర్యాలీ విద్యార్థులచే చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాల సాధనకై తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు పోరాటంతో స్వాతంత్ర్యం లభించిందని, వారి జ్ఞాపకాలను మనం నెమరు వేసుకుంటూ రాజ్యాంగం హక్కులను సాధించుకోవాలని కోరారు. స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగాన్ని గౌరవిస్తూ విలువలను విద్యార్థులకు కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలోనే భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

ప్రధానోపాధ్యాయురాలు సుజన



**ఓజిలి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యం, రాజ్యాంగం ప్రాముఖ్యతను, భారతదేశం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా, నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణమని స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన త్యాగధనులను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కురుగొండ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుజన ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యారాలు సుజన జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులచే దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించగా, భారత రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిదని ప్రధానోపాధ్యాయురాలు సుజన తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని మన పూర్వీకులు పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తయారు చేయడంతోనే మనం ప్రస్తుతం అన్ని ఫలాలను స్వేచ్ఛగా అనుభవించ గలుగుతున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని గ్రామానికి మండలానికి జిల్లాకి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైయస్సార్సీపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్, ఉత్తరాది శరవణ కుమార్, పటాన్ ఫరీద్, పసల కృష్ణయ్య, కొల్లూరు హరినాథ్నాయుడు, వెంకటేశ్వర్లు, జూమ్లేష ,సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ, దూది ఆకుల బాబు, అంకయ్య,మల్లెంబాకం మునికృష్ణారెడ్డి, జీవికే రెడ్డి, ముని కుమార్, సాగర్బి, షర్మిల ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపిఎస్పిడిసిఎల్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయపతాకా విష్కరణ అనంతరం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోగలుగుతున్నామని అన్నారు. భారతదేశం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాల సాధనకు మనం కృషి చేయాల్సిన అవసరం వున్నదన్నారు. వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టికృషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఈ యేడాది జనవరిలో ఇండియన్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐపిపిఎఐ) నుంచి సంస్థ 5 జాతీయ అవార్డులను అందుకోవడం సంతోషదాయకమన్నారు. వినియోగదారులకు

# సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యం

**– 2.07 లక్షల ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు –సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**

మెరుగైన విద్యుత్తును సరఫరా చేయడంతోపాటు అత్యుత్తమ సేవలను అందించినందుకుగానూ ఇంధన రంగంలో 14వ వార్షిక ఇంటిగ్రేటెడ్ రేటింగ్, ర్యాంకింగ్ విభాగంలో దేశంలోని 54 విద్యుత్ సంస్థల్లో ఏపిఎస్పిడిసిఎల్ 27వ ర్యాంకుతో గ్రేడ్–బిలో స్థానం సంపాదించడం సంస్థకు గర్వకారణమని తెలిపారు.సంస్థ పరిధిలో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఒక్కో గృహానికి 2 కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఆర్. పద్మ, పిహెచ్ జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఎం. మురళీ కుమార్, ఎం. ఉమాపతి, ఎం. కృష్ణా రెడ్డి, జాయింట్ సెక్రటరీ యం. గోపాలకృష్ణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎ. శ్రీనివాస అంజనేయమూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో



**తిరుమల, మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ఉదయం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది చైర్మన్ కు గౌరవ వందనం చేశారు. అనంతరం ఉద్యోగులకు స్వీట్లు, చాకెట్లు పంచారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, శాంతారామ్, నరేష్, దర్శన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**– పలు ప్రభుత్వ, ప్రైవేటు, విద్యాసంస్థలు, కళాశాల పాఠశాలలో రెపరెపలాడిన త్రివర్ణ ప్రతాపం – తిరునగరిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన విసి, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, పలువురు ప్రముఖులు**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, కళాశాలలో త్రివర్ణ పతాకం ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు.

### అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాలలో...

డా.అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్.తిప్పారెడ్డి హాజరై ప్రిన్సిపల్ డా.బిజయ్ కుమార్ బేహెరా, అధ్యాపక బృందం, పరిపాలనా సిబ్బంది, విద్యార్థులతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన స్వేచ్ఛ హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని, న్యాయ విద్యార్థులు రాజ్యాంగ విలువలను పాటిస్తూ వాటిని సక్రమంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం నియమాలు, నిబంధనలు, విలువలను పాటిస్తూ ఐక్యతతో సమగ్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.సమ్మయ్య, డా.రమేష్ చంద్ర బేహెరా, లా విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్వీజేసిలో గణతంత్ర వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం దేశ సార్వభౌమాధికారాన్ని ప్రపంచానికి చాటిచెప్పే మహోన్నత మైన శక్తివంతమైందన్నారు. జాతీయ సమైక్యతకు సమగ్రతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో నిర్వ హించిన కళాశాల అంతర్గత పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపాలని జ్ఞాపకలను అం దించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.ప్రియవర్ధన బాబు, డా.ఎమ్.మధు, డా.పి.ప్రసాద్, డా.వి.ప్రసన్న లక్ష్మి, వరలక్ష్మి, వై.మహేశ్వరయ్య, ఈ.లోకేష్ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### మున్సిపల్ స్కూల్లో గణతంత్ర వేడుకలు

తిరుపతిలోని కొర్లగుంట మున్సి పల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా అధ్యక్షత 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. నేషనల్ ప్రెసిడెంట్ ఇంపాక్ట్ మాధవి, ఇంపాక్ట్ సంస్థ సభ్యులు మునీంద్ర, కుమార్ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

నగర మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి, రెవెన్యూ,మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. శాసన సభ్యులు ఆరణి శ్రీనివాలు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య మరియు ప్రజాప్రతినిధులు , అధికారులు , సిబ్బంది పాల్గొన్న వేడుకలను ఉద్దేశించి నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మన స్వతంత్ర సమరయోధుల నాయకత్వంలో మన దేశ ప్రజల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15 న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యాంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం.

**గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు..** బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి.

# ముఖ్యమంత్రి విజన్‌తో జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెడతాం

**జిల్లా అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**జిల్లా అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర ప్రశంసనీయం**

**స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే గణతంత్రం**

**77వ గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అభివృద్ధి విజన్‌తో ముందుకెళ్లి చిత్తూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామని, జిల్లా సమగ్రఅభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. సోమ వారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నగరం లోని స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో



నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఎగరవేసి జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీతో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించి ఓ మహోన్నత విజయం ద్వారా ముందుకెళ్తున్నారని ఆయన ఆయన అనుకున్న విజన్‌తో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పరిచి అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అలాగే జిల్లా అభి వృద్ధిలో జిల్లా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. నేడు మనమందరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నా మంటే అందుకు ప్రధాన మూలం స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమైనన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26లో 43.61 లక్షల పనిదినాలు కల్పించి, రూ.118.55 కోట్లు వేతనాల రూపంలో చెల్లించామన్నారు. హంద్రినీవా ఫేజ్-2లో 131.2 కి.మీ కాలువ లైనింగ్ 99.16% పూర్తయ్యిందని, 126 చెరువులు పూర్తిగా నింపామన్నారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిలో సమస్యలను గుర్తించి, తల్లులకు శిక్షణ ఇవ్వడానికి కేర్ గ్రో సంస్థతో ఎంఓయు చేసుకుని, కుప్పం, శాంతిపురం ప్రాజెక్టులలో 403 సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 37,337 ఎకరాల్లో పట్టు సాగు చేస్తున్నారని, 19,050 రైతులు ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రహదారులలో గుంటలు పూడ్చే కార్యక్రమంలో భాగంగా చిత్తూరు డివిజన్‌లో మరమ్మత్తుకు గురైన 977కి.మీ ప్రధాన రోడ్ల లో 749 కి.మీ రోడ్లు, 198 కి.మీ రాష్ట్ర హైవే రోడ్లలో 153కి.మీ రోడ్లు మరమ్మత్తు పూర్తి చేశామన్నారు. చిత్తూరు జిల్లా పరిధిలో గల 75కి.మీ చిత్తూరు-టాచ్చూర్ 6లైన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం పూర్తి చేసుకున్నామని, మార్చి





2026 నెలలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. 4 లైన్?ల బెంగళూరు--చెన్నై గ్రీన్ ఫీల్డ్ హైవే జూన్ 2026కు పూర్తి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024, క్లీన్ ఎనర్జీ వాడకం పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమం కింద మొదటి దశలో ప్రస్తుతం మన జిల్లాలో సుమారు రూ.1,216 కోట్ల పెట్టుబడితో 221 మెగావాట్?ల సోలార్ పవర్ ప్రాజెక్టులను పీఎం కుసుం స్కీమ్ ద్వారా ఏర్పాటు చేయడానికి యాక్షన్ ప్లారూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, నగర మేయర్ అముదా, డీఎఫ్ఓ సుబ్బరాజు అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పార్టీల పాడేరు.

# భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యంగా సంస్కరణలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీలో వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తూ, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిరుమలలోని గోకులం అతిథి గృహంలో సోమవారం ఉదయం ఘనం నిర్వహించారు. అదనపు ఈఓ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం సమర్పించి టీటీడీ సిబ్బంది, తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, విజిలెన్స్ సిబ్బంది, పోలీసు విభాగం, శ్రీవారి సేవకులు, భక్తులు, మీడియా ప్రతినిధులకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన టీటీడీ సిబ్బంది, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.

**రాజ్యాంగ స్ఫూర్తే వ్యవస్థల నిర్మాణానికి పునాది**

గణతంత్ర దినోత్సవం అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చి, స్వయం పాలన సాధించిన రోజు అని ఏ దేశమైనా, ఏ సంస్థైనా దీర్ఘకాలికంగా నిలవాలంటే బలమైన వ్యవస్థ, స్పష్టమైన నిర్మాణం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. భారత రాజ్యాంగం కాలానుగుణంగా సవరణలు చేసుకుంటూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగడం వల్లే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని తెలిపారు.

**టీటీడీలో పాలసీ ఆధారిత పాలన...** టీటీడీ కూడా ఒక పురాతన, మహత్తర ధార్మిక సంస్థగా కాలానుగుణంగా తన వ్యవస్థలను పునఃపరిశీలిస్తూ, భక్తుల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు చేపడుతోందని చెప్పారు. ఒకటిన్నర సంవత్సరాల్లో టీటీడీలో అన్నప్రసాద విభాగం పాలసీలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. కాటేజ్ డొనేషన్ స్కీమ్ లో సమగ్ర పాలసీ తీసుకురావడానికి విశేష కృషి చేశామని తెలిపారు. ఇతర పాలసీలను కూడా పటిష్టం చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.

**కొనుగోళ్ల విభాగంలో విప్లవాత్మక మార్పులు...** టీటీడీ కొనుగోళ్ల విభాగానికిసంబంధించి ఉత్పత్తులు, ప్రాసెస్‌లు, అగ్రిమెంట్లు, క్యాన్సిలేషన్, బ్లాక్‌లిస్టింగ్ వంటి అంశాలతో



కూడిన సమగ్ర పాలసీ సిద్ధమవుతోందని, అలాగే అన్ని ప్రొక్యూర్మెంట్ ప్రక్రియలను పోర్టల్ ద్వారా నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారదర్శకత పెరిగి మానవజోక్యం గణనీయంగా తగ్గుతుందన్నారు.

**అన్ని విభాగాల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం...** బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వంటి వరుసగా జరిగిన ఉత్సవాలను లక్షలాది భక్తుల మధ్య అన్ని విభాగాల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించగలిగామన్నారు. ప్రతి కార్యక్రమం అనంతరం పునఃసమీక్షించడం ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ కృషి చేస్తోందన్నారు.

**భక్తుల నుండి అభిప్రాయ సేకరణ...** వాట్సాప్, ఐవీఆర్ ఎస్, ఫోన్ కాల్స్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరుస్తున్నామన్నారు. అన్నప్రసాద సేవల్లో 9697% మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా, లడ్డూ నాణ్యతపై పూర్తిస్థాయిలో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.

**సాంకేతిక సంస్కరణలు...** వైకుంఠం1లో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో సమయాన్ని సమర్థంగా వినియోగించుకుని చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 7.83లక్షల మందికి దర్శనం కల్పించామని చెప్పారు. తిరుమలలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిస్‌ప్లే సిస్టమ్ ద్వారా బస్ స్టాప్‌ల వద్ద వేచి ఉండే భక్తులకు బస్సులు వచ్చే సమయాన్ని ముందుగానే తెలియజేసేలా ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

**క్యూఆర్‌కోడ్ ఆధారిత పాదరక్షల కేంద్రాలు...** తిరుమలలో భక్తుల పాద రక్షలు భద్ర పరచుకునే సమస్యకు పరిష్కారంగా లగేజీ కౌంటర్ల తరహాలో క్యూఆర్ కోడ్ ఆధారిత పాద రక్షల కేంద్రాలను ఏర్పాటు చేయడంతో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. ప్రతి వ్యవస్థలో పవిత్రత, పారదర్శకత, భక్తుల ప్రయోజనాలే కేంద్రంగా టీటీడీ ముందుకు సాగుతుందని, తిరుమల ఎల్లప్పుడూ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, భాస్కర్, వెంకటయ్య, సోమన్నారాయణ, డిఈ శ్రీ చంద్రశేఖర్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణపై ఇంటింటికీ ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్యం, పారిశుద్ధ్య విభాగంతో కలిసి తిరుపతిలోని 29వ ఆంధ్రా ఎన్సీసీ బెటాలియన్‌క్యాడెట్లు నగరంలో పలు ప్రాంతాలలో వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, ఎన్సీసీ అధికారులు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యా సాధనలో భాగంగా నగర ప్రజలకు ఆరోగ్యం, పారిశుద్ధ్య పద్దతులు, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై అవగాహకల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారులు, నగరపాలకసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య జాతీయజెండాను ఆవిష్కరించగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్.కె. బాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయ కుండా త్యాగాలు చేసి స్వాతంత్రం తెచ్చారని, వారి త్యాగాల వల్లే నేడు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. శ్రీవారు నిలయమైన తిరుపతికి రోజుకు 50 నుండి 60 వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన సేవలు అందించడం మన కర్తవ్యం అన్నారు. నగరాన్ని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా భక్తులు చెత్త వేస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం ఒక సవాల్ అన్నారు. అయినా ఎంతో చక్కగా పని చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా తిరుపతి నగర ప్రాశస్త్యం దశదిశలా చాటేలా అందరూ పని చేయాలని తెలిపారు. ఉద్యోగులు ఒకరినొకరు సమన్వయం చేసుకుని చక్కగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదాదేవి, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు, ఏసీపీ, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జిల్లా కలెక్టర్‌చే ప్రశంసాప్రతాలు అందుకున్న పి వి కే యన్ అధ్యాపకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గోపినాయక్, భాను ప్రకాష్‌లకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం, సీఎస్ఆర్ నిధుల సమీకరణ ద్వారా కళాశాల మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేయడం, అలాగే అకడమిక్‌గా నూతన పాఠ్యాంశాల రూపకల్పనలో చూపిన విశేష ప్రతిభకు గుర్తింపుగా జిల్లా యంత్రాంగం వీరిని ఎంపిక చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా జీవనజ్యోతి తెలిపారు. తమ కళాశాల అధ్యాపకులు జిల్లా స్థాయి పురస్కారాలు అందుకోవడం పట్ల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## మద్దిలేటికి ప్రశంసా పత్రం




**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఆహార భద్రత ఇన్స్పెక్టర్ మద్దిలేటి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ న్యాయ సేవకు ప్రశంసా పత్రం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో గల ఫోక్సో కోర్ట్ నందు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉత్తమ సేవ అందించినందుకు గాను వి. మోహన కుమారి కి సోమవారం నగరం లోని స్థానిక పోలీస్ పెరడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



## కోదండరామిరెడ్డికి కలెక్టర్ చే ఉత్తమ పురస్కారం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారి అరగొండ కోదండరామిరెడ్డికి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను ప్రధానం చేశారు. ఈ క్రమంలో వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారి కోదండరామిరెడ్డి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకువెళ్లిన పంచాయతీ అభివృద్ధి అధికారి కోదండరామిరెడ్డి కి జిల్లా కలెక్టర్ ఉత్తమప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఉపాధ్యాయుడు ఉస్మాన్ భాషకు రిపబ్లిక్ దినోత్సవ ప్రశంసా పత్రం అందించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తడ, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం జరిగిన 2026 రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను వ్యాఖ్యాతగా వ్యవహరించి సమర్థ వంతంగా నిర్వహించిన సందర్భం గా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఐ ఏ ఎస్ తడ మండలం, అండగుండాల మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ ఉస్మాన్ బాషా కు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను వ్యాఖ్యాతగా వ్యవహరించి విద్యా శాఖ కార్య క్రమాలు నిర్వహించినశీదుకు జిల్లా విద్యా శాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ కూడా ప్రత్యేకంగా అభినందించి షీల్డ్ అందించారు. అనంతరం డిఇఓ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా షేక్ ఉస్మాన్ భాషా కు షీల్డ్ ను అందించారు.









## ఎంహెచ్వో, ఏసీపీలకు గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రాలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ అధికారులు ఎంహెచ్వో డా. లోకేష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు పోలీసు పెరేడ్ మైదానంలో జరిగిన కార్యక్ర మంలో ఉత్తమ పనితీరుకు గాను కలెక్టర్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ వారిని అభినందించారు.



## జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా విజయ

**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ధర్మపురి పంచాయతీ కార్యదర్శి జి.విజయ జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. చిత్తూరుజిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లాకలెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత చిన్నవయసులో ఈ గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని, ఇంకనూ భవిష్యత్తు లో కూడా శక్తివంచన లేకుండా పంచాయతీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. ఉత్తమ పంచాయతి కార్యదర్శిగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఆమెకు ఎంపీడీఓ, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## సీఐ సురేష్ కుమార్‌కు ఉత్తమ సేవ ప్రశంసా అవార్డు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చంద్రగిరి సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) సురేష్ కుమార్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడులు ఉత్తమ ప్రశంసా అవార్డును అందజేశారు. పోలీస్ శాఖలో సిఐ సురేష్ కుమార్ తన విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గాను ఈ అవార్డును ఆయనకు అందజేశారు. సోమవారం తిరుపతిలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఎస్పీ ఆయనను అభినందిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఉత్తమ సేవ పుష్కర అవార్డును అందుకున్న సీఐ సురేష్ కుమార్ కు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ బాపిరెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, భక్తులు సౌకర్యార్థం వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డిని ఉత్తమ సేవా అవార్డు' వరించింది. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతులు మీదుగా ఆయన ఈ గౌరవ పురస్కారం అందుకున్నారు. దేవస్థానంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన బాపిరెడ్డి ఆలయ ఈఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి బాపిరెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి క్షేత్ర ప్రతిష్టను పెంపొందించడంలో ఆయన పోషిస్తున్న పాత్ర అమోఘంగా చెప్పుకోవచ్చు. భక్తులు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా సామాన్య భక్తులకు గంటలు తరబడి నిరీక్షణ లేకుండా వేగవంతమైన దర్శనం భాగ్యం కల్పించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం చెప్పుకోవచ్చు. ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడం, మౌలిక వసతులు కల్పనలో బాపిరెడ్డి ఎంతో దార్శనికతతో వ్యవహరిస్తున్నారు. పండుగలు, విశేష పర్వదినాలల్లో క్షేత్రానికి భక్తులు రద్దీని సమర్థవంతంగా నిర్వహించి, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. దేవస్థానంలో ప్రదర్శిస్తున్న చిత్తశుద్ధిని, అంకితభావాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రమ శిక్షణతో కూడిన పరిపాలనలో, శ్రీకాళహస్తి ఆలయం ఖ్యాతిని మరింత పెంచిన బాపిరెడ్డికి ఈ అవార్డు దక్కడం అత్యంత సమంజసమని పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ లో విధుల నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు, బెస్ట్ సర్కిల్, బెస్ట్ డివిజన్, బెస్ట్ సబ్-డివిజన్, బెస్ట్ సెక్షన్లకు సిఎండి శివశంకర్ లోతేటి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఛీఫ్ జనరల్ మేనేజర్లు ఎం. మురళీకుమార్, ఎన్. శోభావా లెంటీనా, జనరల్ మేనేజర్లు టి.ఎస్. రాజశేఖర్ రెడ్డి, జి. చక్రపాణి, తదితరులు వున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కొమ్మాజి రమేష్ పిలుపు తిరుపతి జిల్లా అసోషియో షన్ అధ్యక్షులు కిలివేటి విజయ , ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,77 గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కే. విజయ్ మాట్లాడుతూ: “భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను అందించిన మహనీయుడు. దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ , రచించిన రాజ్యాంగమే ఈరోజు కోట్లాది మందికి హక్కులు, భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండ అంబేద్కర్ , ఆశయాలను ప్రతి పౌరుడు అర్థం చేసుకుని ఆచరించాల్సిన బాధ్యత మనందరిదీ అన్నారు అనంతరం భారత రాజ్యాంగంపై భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో, రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలను 100 ప్రతులు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై. నాగరాజు, జిల్లా సెక్రటరీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యులు ఎన్. సుధీర్, టీ. వరాల బాబు, జిల్లా లీగల్ అడ్వైజర్ బి. శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎస్ఆర్ పురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వనజ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ లోకనాథ పిళ్లై ఆధ్వర్యంలో జరిగింది అదేవిధంగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుమన్ ఎంఈఓ కార్యాలయంలో అరుణా చలం రెడ్డి సబర్మతి ఆధ్వర్యంలోనూ అదే విధంగా మండలంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లోను వివిధ కార్యాలయాలలో మండలంలోని అన్ని పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ గణతంత్ర స్వాతంత్ర దినోత్సవం ఎందరో వీరుల త్యాగఫలం అన్నారు. దేశ రాజ్యాంగాన్ని వాటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందన్నారు.



## అంబేద్కర్ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని సూళ్లూరుపేట డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 20 వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తులు సేకరించి ఉన్నట్లు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఐఎస్ సూళ్ళూరుపేట ప్రిన్సిపాల్ సి రేచల్ వాణి, ప్రకటనలో తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో ఐదవ తరగతి జూనియర్ ఇంటర్మీడియట్లో కొత్త ప్రవేశాల కోసం అలాగే ఆరు నుండి 10 తరగతిలో ఉన్న ఖాళీలకు అర్హులైన బాలురు బాలికలు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు పూర్తి వివరాలకు ఆన్లైన్ దరఖాస్తు కోసం వెబ్‌సైట్‌ను చూడవలసిందిగా సూచించారు.

## కుమారి మృతికి టిడిపి నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ కొండ కింద పల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త శ్రీనివాస రెడ్డి భార్య కుమారి మృతి చెందింది. కుమారి మృతదేహానికి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మనోహర్‌నాయుడు, రవి, మండలకార్యనిర్వాక కార్యదర్శిలు, విక్రమ్ రెడ్డి, చిరంజీవి నాయుడు, ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్, మహేష్, లోకనాథ్ రెడ్డి, తిమ్మరాజు, పాల్గొన్నారు.



## హేమలత కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తూ విధినిర్వహణలో పాము కాటుకు గురై మృతి చెందిన గార్డినర్ హేమలత కుటుంబానికి వర్సిటీ అధికారులు రూ.2లక్షల ఆర్థికసాయం అందజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం కుటుంబ సభ్యులకు డిపాజిట్ చేసిన బాండ్లను వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అందజేశారు. ఆకుటుంబంలోని పిల్లల భవిష్యత్తు కోసం వర్సిటీలో అధ్యాపకులు సహాయ సహకారాలతో ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని, హేమలత మరణించడం వర్సిటీకి, ఆ కుటుంబానికి తీరని లోటన్నారు.



## ఎస్వీ వ్యవసాయ కళాశాలలో గణతంత్ర వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమానికి అసోసిస్ టీం డాక్టర్ ఎం రెడ్డి శేఖర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్య, పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టడంలో గణనీయమైన ప్రగతి సాధించిందని తెలిపారు. వ్యవసాయ కళాశాలలో 3 కోట్లతో బాలికల వసతి సముదాయాన్ని, 1.5 కోట్ల రూపాయలతో ఆర్కెవివై ప్రాజెక్టులో భాగంగా జీవ సంబంధిత కారకాలను ఉత్పత్తి చేసే లేబరేటరీ ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ఎన్సిసి క్యాడేట్ విద్యార్థులు వివిధ స్థాయిలలో పథకాలు సాధించాలని, వివిధ అంశాలలో కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాకు నోచుకోని ఏఓ కార్యాలయం

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలలో రొంపిచెర్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం జాతీయ జెండాకు నోచుకోలేదు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వాతంత్రదినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున ఇంటింటా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. దీనితో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలో సోమవారం జాతీయ జెండాను ఎవరు వేశారు. అయితే రొంపిచెర్ల మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ శ్రావణి, ఏఈఓ ఖాదర్‌వల్లి ఇద్దరు అధికారులు పనిచేస్తున్న జాతీయ జెండాను ఎగురవేయలేదు. దీనినిబట్టి అధికారుల దేశభక్తి ఎంతఉందో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## భారత సైనికుల పోరాటం మరువలేనిది

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ పోరాటంలో భారత సైనికుల పోరాటం మరువ లేనిదని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె.వి చౌదరి తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చిన్న బజారు వీధిలోని.ప్రభుత్వ బాలికల పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేశారు. తర్వాత విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో పలువురు విద్యార్థులు బహుమతులు ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా కె.వి చౌదరి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర కార్యక్రమంలో భారత సైనికులు వీరొచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.అలాగే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర కోసం పాటుపడాలన్నారు. బాలికలు శారీరక ఆరోగ్యంగా దృఢంగా ఉండాలంటే వారానికి రెండు రోజులు వ్యాయామ క్లాసులు నిర్వహించి పాల్గొనాలన్నారు. బాలికలు చదువుతోపాటు ఇటు క్రీడలు అటు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారుఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్ శివకుమార్, సెక్రటరీ పిఎస్ జీవన్ కుమార్,ట్రెజరర్ ఎన్. రామ శేఖర్,గౌరవ చైర్మన్ ఎస్. మధుసూదన్ రావు,గౌరవ అధ్యక్షులు సి.జగదీష్ కృష్ణ,పరదేశి లత, కే.శైలజ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.




## వాడవాడలా గణతంత్ర వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వాడవాడలా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వెదురుకుప్పం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ పురుషోత్తం, ఎంపీపీ నాగరాణి, జడ్పిటిసి సుకుమార్‌శ్రీలు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. వెదురుకుప్పం తహసిల్దారు కార్యాలయం ఎదుట తహసిల్దారు బాబు తమ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.వెదురుకుప్పం బాలుర వసతి గృహంలో మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి జెండాను ఎగురవేసి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వెదురు కుప్పం పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై నవీన్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో పంచాయతీ అభివృద్ధి అధికారులు సిబ్బందితో కలిసి జెండాను ఎగరవేశారు. దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కరస్పాండెంట్ గుణశేఖర్ విద్యార్థులచే భరతమాత వేషధారణ వేయించి పలువురిని ఆకర్షింపజేశారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు జెండాను ఎగరవేసి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఎత్తి, జాతీయ గీతాన్ని పాడారు. వైఎస్ఆర్సిపి నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను గుర్తు చేసుకున్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు అందించిన హక్కులను గురించి మాట్లాడారు. ప్రజలందరూ ఐక్యమత్యంగా, సమైక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఉత్తమ ఉద్యోగినిగా వెలుగు ఏపియం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో వెలుగు సంఘం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు సూళ్లూరుపేట మండలం వెలుగు ఏపియం, ప్రసన్నకుమారికి గణతంత్ర దినోత్సవంలో బాగంగా సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ బి వెలుగు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పొదుపు గ్రూపుల ద్వారా మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలును సమర్ధవంతంగా నిర్వహించినందుకు ప్రసన్నకుమారికి అవార్డు వరిందిందని పలువులు సహో క్యోగులు ఆమెను అభినందించారు.

## పూర్వ విద్యార్థులు ప్యాడ్‌లు వితరణ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలబల్లి నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకున్న 2012-2013 బ్యాచ్ 10 వ తరగతి పూర్వ విద్యార్థులు ప్యాడ్ లను అందచేశారు.సోమవారం పాఠశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు పెన్‌లు ప్యాడ్‌లు అందచేశారు. పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. అదేవిదంగా పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని తెలియ చేసారు. అనంతరం విద్యార్థులకు హృదయపూర్వకంగా 77వ గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి.కవిత, పాఠశాల మాజీ చైర్మన్ మునికృష్ణా రెడ్డి, పూర్వ విద్యార్థులు జయరాం నారాయణ, బత్తేయ్య, నాని జితేంద్ర, పూర్ణ, కిషోర్, సంతోష్ పాల్గొన్నారు.



## టీటీడీ విద్యాసంస్థలలో పలువురికి ప్రతిభా పురస్కారాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ విద్యాసంస్థలలో విధినిర్వహణలో ప్రతిభ చూపిన బోధన, బోధనేతర సిబ్బందికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ సోమవారం ప్రశంసాపత్రాలను, శ్రీవారి వెండినాణెలను బహుకరించారు. ఇందులో భాగంగా ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు చెందిన కామర్స్ అధ్యాపకులు వై మల్లికార్జునరావు, ఫిజిక్స్ అధ్యాపకులు కామేశ్వర్ రావు, హిస్టరీ అధ్యాపకులు జి.కిషన్ ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. అలాగే ఓరియంటల్ కళాశాల తెలుగు అధ్యాపకులు హేమంత్ కుమార్, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు సునీత, ఎస్పీడబ్ల్యూ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు నీరజ సైతం ప్రశంసాపత్రాలను అందుకున్న వారిలో ఉన్నారు.

## జై జవాన్ జై కిసాన్ విద్యా ప్రతిభ పురస్కారం

**కుప్పం,మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం నులుకుంట గ్రామం నుంచి ప్రారంభించి కుప్పం మండలం స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నగదు ప్రోత్సాహకంతో పాటు సత్కరించే అనేక కార్యక్రమాలు జై జవాన్ జై కిసాన్ సేవా ఫౌండేషన్ ద్వారా కొనసాగుతా యని డిపిటి,బిపిటి పిజియోథెరపీ డాక్టర్ జె. గణేష్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా జై జవాన్ జై కిసాన్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నూలుకుంట గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



2024-2025 సంవత్సరాలలో పదో తరగతిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, విద్యార్థినులకు జై జవాన్ జై కిసాన్ విద్యా ప్రతిభ పురస్కారం ద్వారా మెమెంటోలు అందించి, వారి తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది. తాము చదువుకున్న పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులను జగ్గప్ప గారి శంకరప్ప, జే. ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థు లకు అందించారు. ఈ కార్యక్రమంలో నూలుకుంట జెడ్పీహెచ్?ఎస్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, తోటి ఉపాధ్యాయుల, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కలిసిన రాళ్ళబూదుగూరు టిడిపి నేతలు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి లోని ఆయన నివాసంలో సోమవారం రాళ్ళ బూదుగూరు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు కలిసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి వినతి పత్రాన్ని అందచేస్తూ రాళ్ళబూదుగూరు ను మండల కేంద్రం గా సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని మరియు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విన్నవించినారు. అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలముగా స్పందించి,మండల కేంద్రముగా రాళ్ళబూదుగూరు ను త్వరగా చేసే భాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఆర్గనైజర్ సెక్రటరీ కుమార్, పంచాయతి పార్టీ అధ్యక్షులు జయరాజ్, నాయకులు దివాకర్ బాబు కోదండపాణి,వేణు, సురేష్ కుమార్,బాబు పాల్గొన్నారు.



## తొట్టంబేడు సర్వేయర్ హరనాథ్‌కు ప్రశంస పత్రం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండల సర్వేయర్ హరినాథ్ జిల్లాలో అరుదైన ఘనత దక్కింది. సోమవారం తిరుపతిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన మెరిటేరియల్ విభాగం కింద ఉత్తమ సర్వేయర్‌గా కలెక్టర్ వెంకటేశ్వరరావు నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయన మొత్తం 31 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో ఏకంగా 11 వసారి జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసను అందుకున్నారు. కాగా ఇప్పటికే రాష్ట్రస్థాయిలో రెండుఅవార్డులు పొందారు. మొత్తంగా 13 సార్లు శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన అధికారి ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది.




## జిల్లా స్థాయిలో పెరేడ్‌లో పాల్గొన్న బైరెడ్డిపల్లి విద్యార్థులు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన విద్యార్థులు జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్స్ గ్రౌండ్స్ లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరిగినది.బైరెడ్డిపల్లి మండలం కేజీబీవీ స్కూల్,మోడల్ స్కూలు విద్యార్థులు పరేడ్లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. మండల ఎంఈఓ జనార్దన్ రెడ్డి, సుబ్రహ్మణ్యంలు విద్యార్థులకు అభినంద నలు తెలియజేశారు. ఎంతో చాకచక్యంగా, లయబద్ధంగా కొనసాగించిన విద్యార్థినిలు కఠోర శిక్షణ పొంది, అనంతరం పరేడ్లో పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ శిక్షణను కేజీబీవీ స్కూల్ పిఈటి తర్ణం తాజ్, మోడల్ స్కూల్ స్కౌట్ మాస్టర్ మోహన్‌లు ఇవ్వడం జరిగినది.





# గణతంత్ర దినోత్సవ వేడుకలో వివిధ శాఖల శకటాల ప్రదర్శన

### ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విజేతలు

**చిత్తూర్ బ్యూరో మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖలువారి కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించేలా శకటాల ప్రదర్శన సాగింది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శకటాల ప్రదర్శనలో భాగంగా మొదటగా ప్రజల సంరక్షణలో భాగంగా పోలీస్ వారు తీసుకుంటున్న వినూత్న కార్యక్రమాలను తెలియజేసేలా జిల్లా పోలీస్ శాఖ శకటాన్ని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖకు చెందిన మిస్ట్ బుల్లెట్, మిస్ట్ జీపు, రెస్క్యూ టెండర్ శకటాలను ప్రదర్శించారు. తదుపరి వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డా.ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్ట్, చంద్రన్న సంచార ఆరోగ్య పథకం, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్, 108, 104 శకటాలను ప్రదర్శించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, సర్వేపల్లిల రాధాకృష్ణ విద్యామిత్ర స్టూడెంట్ కిట్స్, మన బడి --మన భవిష్యత్తు వంటి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించేలా విద్యా శాఖ రథాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తెలుపుతూ వ్యవసాయ శాఖ శకటం, ప్రధాన మంత్రి



సూర్య ఘర్ (సోలరైజేషన్) శకటాలు సాగిపోయాయి. ఈ శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ శాఖ శకటం మొదటి విజేతగా నిలువగా, వ్యవసాయ శాఖ శకటం రెండవ విజేతగా, పట్టు పరిశ్రమ శాఖ శకటం మూడవ విజేతగా బహుమతులను కైవసం చేసుకున్నాయి. విజేతలుగా నిలిచిన వారికి చిత్తూరు ఎంఎల్ఎ గురజాల జగన్ మోహన్, పూతలపట్టు కె.మురళి మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్ పి తుషార్ దూడి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్, నగర మేయర్ అముద, డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్, చేతుల మీదుగా బహుమతులు, మొమెంటోలు అందజేశారు.

## ఐరాల ఆరోగ్యశాఖలో ఇద్దరికి ఉత్తమ అవార్డు

### వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హర్షం
### అందరి సహకారం తోఉత్తమ సేవలు అందించి నందుకే ఉత్తమ అవార్డులు: మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శివయ్య

**ఐరాల,(మేజర్‌న్యూస్):** ఐరాల మండల వైద్య ఆరోగ్య శాఖ డాక్టరులు, సిబ్బంది సహాయ సహకారాలతో నే తాము సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ పర్వదినాన్నిపురస్కరించుకొని చిత్తూరు నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌లు చేతులు మీదగా కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (ఎంపిహెచ్ఎ) విధులు నిర్వహిస్తున్న నిర్మల, ఉత్తమ అవార్డు అందుకున్నారు.అదేవిదంగా వైద్య ఆరోగ్య శాఖా అధికారిణి డాక్టర్ సుధారాణి చేతులు మీదగా ఉత్తమ అవార్డులు ఐరాల వైద్య ఆరోగ్య శాఖ విస్తరణ అధికారి వి.శివయ్య అందుకు న్నారు. ఈ మేరకు కాణిపాకం. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ విస్తరణ అధికారి వి.శివయ్య, ఎంపిహెచ్ఎ నిర్మలకు వంటి ఇద్దరికి వైద్యఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు అందించి నందుకు ఉత్తమ అవార్డు అందుకుకోవడం తమకు ఎంతో ఆనంద దాయకంగా ఉందని కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి సింధూర, వైద్య అధికారిణి డాక్టర్ రాజేశ్వరి, పిహెచ్ఎన్ యాదవతి, సూపర్ వైజర్లు నాగరత్నమ్మ, మనోహర్, ల్యాబ్ టెక్నీషియన్ హరిత, స్టాఫ్ నర్సులు సుశీల, మోహన్ ప్రియా, ,మంజుల, తులసి, అటెండర్లు పార్థీభన్, తులసిలతో పాటు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అలాగే వి.శివయ్య, నిర్మల మరిన్ని అవార్డులు పొందాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐరాల మండలం వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి వి.శివయ్య, నిర్మలలు మాట్లాడుతూ కాణిపాకం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్య అధికార్లు, సిబ్బంది సైతం విధినిర్వహణలో సహాయ సహకారాలు అందించి సహకరించడం చేతనే తమకి ఉత్తమ అవార్డు దక్కింద న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా, యంపిహెచ్ఇఓ అసోషియే షన్ రాష్ట్ర అధ్యక్షులుగా యూనియన్ ద్వారా తమ తోటి వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది సమస్యలు తోపాటు విధినిర్వణలో కూడా సకాలంలో పాల్గొని తన విధులను గుర్తించి ఉత్తమకు అవార్డు అందజేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్, జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ సుధారాణిలకు కృతజ్ఞత లు తెలియజేశారు.





## బెండనకుప్పం ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్

**శాంతిపురం మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెండను కుప్పం గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించినటువంటి (బిపిఎల్ 2)బెండనకుప్పం ప్రీమియర్ లీగ్ నందు టైటాన్స్ బుల్స్ వారియర్స్ లయన్స్ టీంసులు పాల్గొన్నారు అందులో ఆదివారం మరియు సోమవారం జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్లో బెండనకుప్పం బుల్స్ టీం విజయం సాధించింది కెప్టెన్ బి వి భాస్కర్ సారథ్యంలో వైస్ కెప్టెన్ యశ్వంత్ కుమార్, ఆటగాళ్లు మధు( ప్రిన్స్), పురుషోత్తం, మధుఎస్టీఆర్ ,హేమంత్,సాజన్, అఖిల్, లవ్లీ బాబు, డై?విక్, హేమాద్రి, తరుణ్, కార్తికేయ.తమ ప్రత్యర్థి టీం, బెండన కుప్పం లయన్ జట్టుపై ఘన విజయం సాధించి ట్రోఫీని అందుకున్నారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా బెండనకుప్పం గ్రామానికి చెందినటువంటి యువకులు ఎన్.వి అజయ్ ఎల్ , సురేష్ అను ఇద్దరు యువకులు బాధ్యత తీసుకుని ముందుండి టోర్నమెంటును ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 77వ గణతంత్ర దినోత్సవం రోజు ఉత్సాహం అంతా నింపి చక్కగా నడిపించారు. ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్ జే జే జె కే ఎస్ ఎల్ వి డోలో పర్స్ ఈ ట్రోఫీని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ చేతులమీదుగా మేనేజర్ బి ఆర్ లోకేష్ టీం ఓనర్ బి ఆర్ లోకేష్ అందుకొని టీం కెప్టెన్ మరియు టీమ్ మెంబర్స్ కు అందించాడు. కేవలం బెండన కుప్పంలో ఉన్న యువకులందరూ కలిసి నాలుగు జట్లుగా ఏర్పడి ఈ బిపిఎల్ టోర్నమెంట్లో పాల్గొనడం బెండనకుప్పం గ్రామానికి ఉన్నటువంటి ఐక్యతను సూచిస్తుంది చుట్టుపక్కల గ్రామాల నుండి విశేషంగా ప్రజలు ఈ టోర్నమెంట్ వీక్షించడానికి రెండు రోజులుగా వచ్చి ఆటగాళ్ళను ఉత్సాహపరిచి అభినందించారు. టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన మధు ప్రిన్స్ రాళ్ళబూదు గూరు ఎస్ఐ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందుకోవడం జరిగినది. ఈ బిపిఎల్ సీజన్ 2 టోర్నమెంట్ విజేతగా బెండనకుప్పం బుల్స్ టీం విజయం కెప్టెన్ బి వి భాస్కర్ సారథ్యంలో విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ పురుషోత్తం, బాబు చంద్రనాయుడు, అశ్వత్ నారాయణ బివి సుధాకర్ బీ సుధాకర్ నవీన్ కుమార్ నరేష్ ఆర్ అనిల్ రమేష్ చలపతి కిషోర్ రాజు బెండనకుప్పం మిలిటరీ జవాన్లకు గణతంత్రం దినోత్సవం సందర్భంగా సత్కరించడం జరిగింది బెండను కుప్పం యూత్ పాల్గొన్నారు.






## ఉత్తమ తహసిల్దారుగా సయ్యద్ ఇక్బాల్

**వాకాడు,మేజర్ న్యూస్:** కృషి పట్టుదల క్రమశిక్షణ మారుపేరైన వాకాడు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా తహసిల్దార్ కు ఓటర్ కార్యక్రమమును అనతికారంలో దిగ్విజయంగా చేసిన మండలంలోని పూర్తిస్థాయిలో చేసినందుకు గుర్తింపుకు గా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదగా అవార్డు అందుకున్నందుకు మండల వివిధ శాఖల అధికారులు టిడిపి, వైకాపా బిజెపి, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు, మండలంలోని ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉండి ప్రజలకు అందించడంలో ప్రభుత్వ గుర్తించి అవార్డు అందుకున్న అభినందనలు హర్షం వ్యక్తం చేశారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా మధుకర్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** జిల్ల ఉత్తమ ఉపాధ్యాయుడుగా వల్లిపేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకర్ కలెక్టర్ నుంచి జ్ఞాపికను అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం జ్ఞాపికను అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన మధుకర్ పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ బండి మురళీకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు సన్నిహితులు అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కూడ డివిజన్ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై స్వాతంత్ర దినోత్సవం నాడు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న ఏ.ఈ కుంచం.మురళి

**తడ, మేజర్ న్యూస్:** తడ మండలంలో విధ్యుత్ శాఖ ఏ.ఈ గా విధులు నిర్వహిస్తున్న కుంచం.మురళి ను ప్రభుత్వ అధికారులు గుర్తించి విధులలో మండలంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారి రైతులకు పరిశ్రమలకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ శాఖకు సంబంధించిన అవసరాలను తక్షణమే పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సిబ్బందితో కలిసి పనిచేస్తూ మండలంలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారని ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఏఈగా అవార్డు పత్రాన్ని అందుకున్నారు.అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను తిరుపతిలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి ఎస్.ఈ,వి.చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఈ అవార్డు పొందిన నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈరోజు అవార్డు అందుకున్న నాకు విధులలో మరింత ఎక్కువ బాధ్యత పెంచిందని ఆయన వ్యక్తం చేశారు.



## సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరికి ఉత్తమ సేవల అవార్డు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సాయినాథ్ చౌదరికి ఉత్తమ సేవల గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. సోమవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకల్లో, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చేతుల మీదుగా ఎస్సై సాయినాథ్ చౌదరి ఈ ఉత్తమ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.పోలీస్ శాఖలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ప్రజా భద్రత పరిరక్షణలో చూపిన నిబద్ధత, విధి నిర్వహణలోని క్రమశిక్షణను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహచరులు ఎస్సై సాయినాథ్ చౌదరిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# శ్రీకాళహస్తిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు













**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిపాలన భవనం దగ్గర 77 వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆలయ కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు గుర్రప్ప శెట్టి గోపీనాథ్, స్పెషల్ ఇన్వైటీ శైలజ, డిఈఓ కృష్ణారెడ్డి, ఇన్చార్జి ఈఈ శ్రీనివాసరెడ్డి, ఎఈఓ లు హేమమాలిని, లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు. పేట బ్రదర్స్ ఆధ్వర్యంలోగణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం నివాళులర్పించారు. మన భారతదేశానికి స్వాతంత్రం రావడం కోసం ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు అనేక పోరాటాలు, త్యాగాలు, జైలు శిక్షలు చివరికి దేశం కోసం ప్రాణాలర్పించి మనకు 1947 వ సంవత్సరం ఆగస్టు 15 న స్వాతంత్రం తీసుకురావడం జరిగింది, స్వాతంత్రం వచ్చినప్పటికీ మన దేశం మొత్తం కూడా బ్రిటిష్ వ్యవస్థ విధివిధానాలతో ఉన్నది, అప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులపాటు ఎంతోమంది మహానుభావులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న పూర్తి చేసినప్పటికీ 1950 జనవరి 26 న అమలులోకి రావడం జరిగింది , ఈ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా ప్రకటిస్తూ భారత దేశంలో ఉండే ప్రతి పౌరుడుకు ప్రాథమిక హక్కులు, ఓటు హక్కు, న్యాయవ్యవస్థ విధి విధానాలు, ప్రభుత్వం ఏర్పాటు కు సంబంధించినటు వంటి అనేక నియమాలు నిబంధనలు భారత రాజ్యాంగంలో నిర్మించి ప్రతి పౌరుడికి పూర్తి స్వేచ్ఛ రావడం జరిగింది, ప్రతి ఒక్కరు కూడా ప్రజాస్వామ్యానికి లోబడి ఉండాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, డాక్టర్ నక్క ప్రసాద్, మహేశ్, ఆరిఫ్, దినేష్, మనీ, నవీన్, గోపి, జానీ, రాజా, వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట శారద, నారాయణ గాయత్రి తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఔషధ నియంత్రణ కార్యాలయంలో 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం ఔషధ నియంత్రణ కార్యాలయంలో జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి, శ్రీకాళహస్తి డ్రగ్గిస్టన్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్, రాష్ట్ర నాయకులు నందా, చక్రపాణి, ముని రెడ్డి, నెహ్రూ, కార్తీక్, మహీంద్రా మొదలైన మెడికల్ షాప్ ఓనర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు. అందరూ వందేమాతరం, జనగణమన పాటతో దేశభక్తిని చాటారు. శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఎగరవేసి సంబరాలు జరిపారు. కాంగ్రెస్ శ్రేణులు. డిసిసి అధ్యక్షులు బ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని సంపూర్ణ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తీ అయిందని బ్రిటిష్ వారి కబంధహస్తాలు నుండి భారతదేశానికి స్వాతంత్రం కోసం పోరాటం చేసి ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాట్లాడుతూ యావత్ భారతదేశం స్వతంత్ర స్వేచ్ఛ వాయువును ఆస్వాదిస్తున్నామంటే ఆనాటి ఎందరో గొప్ప గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు త్యాగపలమని వారి కృషితోనే ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆ మహనీయులను స్మరించుకుంటూ నేటి యువతరం దేశభక్తితో మెలగాలని తెలియజేశారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ యావత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం అని ఇంతటి గొప్ప దేశానికి స్వాతంత్రపు ఫలాలను పూర్తిగా ప్రజలకు చేరువ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, ఆంటోనీ, బద్రి, అరుణ్, మహేశ, చరణ్, శంకర్, నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి సబ్ జైల్ 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం సబ్ జైల్ ఆవరణలో జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపర్డెంటెంట్ కాసన్ నాయక్, సిబ్బంది పాలకొండరెడ్డి, సుధాకర్, ఎల్లయ్య, రామన్జలు, జయరాం, క్రాంతి, స్వాములు, బాలాజీ మొదలైన పాల్గొన్నారు. సూపర్డెంటెంట్ కాసన్ నాయక్ చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు. అందరూ వందేమాతరం, జనగణమన పాటతో దేశభక్తిని చాటారు. శ్రీకాళహస్తి కోర్టు సముదాయం 77 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం కోర్టు సముదాయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి , జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ బార్ అసోసియేషన్, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు మొదలైన పాల్గొన్నారు.12 వ అదనపు జిల్లా జడ్జి చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు.

## దొరవారిసత్రం ఎస్సైకి ఉత్తమ సేవ పురస్కారం

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** దొరవారిసత్రం మండల సబ్‌ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై అజయ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.సోమవారం తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,ఎస్పి సుబ్బరాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.నాయుడుపేట పోలీస్ సర్కిల్ పరిధిలో దొరవారిసత్రం ఎస్సైని ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడంపై సహచర సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.ఆయన పనిచేస్తున్న పరిధిలో శాంతి



భద్రతల పరిరక్షణ,ప్రమాదాల నివారణ,గ్రామాల్లో ఆకతాయిల అల్లర్లుకు చెక్ పెట్టడం,పోలీసు శాఖలో ఎస్ఐ పదవికి న్యాయం చేయడంతో జిల్లా అధికార యంత్రాంగం గుర్తించి ఆయనను ప్రశంసా పత్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషం,అయితే బాధ్యత కూడా పెరిగింది అంటూ ఎస్సై అజయ్ కుమార్ అన్నారు.ఎస్సై కు అవార్డు రావడంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తం ఎస్సై కు అభినందనలు తెలియజేశారు.

# మహనీయుల త్యాగాన్ని మరవకూడదు

### - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల సేవలను, వారి త్యాగాన్ని మరువకూడదని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరతమాత మరియు జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూజలు నిర్వహించిన అనంతరం జాతీయ జెండాను ఆయన ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్యం ఏర్పడిన తర్వాత స్వేచ్ఛగా మన పాలన మనం చేసుకోవడాన్ని గణ తంత్ర దినోత్సవం ద్వారా సూచించడం జరుగుతుందని వివరించారు. స్వాతంత్రం సిద్ధించేందుకు అసువులు బాసిన ఎంతోమంది మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని కోరారు. భారతదేశం విభిన్న సంస్కృతులు జాతుల కలయిక అయిన ఇక్కడ అందరూ కలసికట్టుగా ఉండడానికి డా. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా మనమందరం రాజ్యాంగ పరిధిలో ముందుకెళ్లాలని సూచించారు. స్వాతంత్ర్య





అనంతరం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అతిపెద్ద మూడో ఆర్థిక పరంగా ఎదిగేందుకు త్వరలోనే చేరుకోబోతుండడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న తో పాటు పలమనేర్ పట్టణ, మండల మరియు గంగవరం మండల కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన వెల్డింగ్ ఓనర్స్**

పలమనేరు ఆర్క్ వెల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలసి శు భాకాంక్షలు తెలపడంతో పాటు ధన్యవాదాలు తెలియజేశారు... వెల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా టిడిపి కార్యాలయంకు చేరుకున్నారు. స్థానిక నూతన పారిశ్రామిక వాడలో చాలామందికి స్థలాలను కేటాయించి తమ అభివృద్ధికి కృషి చేసినందుకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మరికొంత మందికి ఏపీఐఐసీ ద్వారా స్థలాలను కేటాయించాలని వారు కోరారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు.

## పలమనేరు లో ఘనంగా బలిజ అభ్యుదయ సేవా సంఘం 15వ వార్షికోత్సవ వేడుకలు



**పలమనేరు మేజర్ న్యూస్**

పలమనేరు పట్టణం పిజెసి కళ్యాణ మండపం నందు జరిగిన బలిజ అభ్యుదయ సేవా సంఘం 15వ వార్షికోత్సవం సందర్భంగా చిత్తూరు, తిరుపతి, పుంగనూరు, మదనపల్లి, పుత్తూరు, కుప్పం, కదిరి, అనంత పురం, హిందూపురం, పలమనేరు నియోజకవర్గంలోని బలిజ కులస్తుల ప్రముఖులందరూ హాజరై మాట్లాడారు. సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని బలిజ కులస్తులు ఇప్పటికీ చాలామంది ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నారని కావున రాయలసీమలోని బలిజ కులస్తులకు ప్రత్యేకంగా బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలిజ కులస్తులందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపడాలని అలాగే తోటి బలిజ కులస్తులకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం ఏకతాటిపై ఉంటూ రాష్ట్రంలో ఉన్న ఇతర బలిజ సంఘాలు అన్నిటికీ తరమానికంగా ఉందని నిరంతరంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. పలమనేరు పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టించినప్పటినుంచి నిరంతరాయంగా నిర్విఘ్నంగా శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి 1008 రోజులపాటు పూజాది కార్యక్రమాలు చేయడం మన ఉమ్మడి రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఎవరూ చేయలేదని ఇదొక అద్భుత కార్యక్రమం అని దీనిని ప్రతి ఒక్క నియోజకవర్గంలోనూ ఆదర్శంగా తీసుకుని అన్ని నియోజకవర్గాలలో కూడా శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం బలిజ కులస్తుల్లోని సీనియర్ సిటిజన్స్ సన్మానించి వారిని గౌరవించడం, పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయడం, బలిజ కులస్తులకు సహాయ సహకారాలను అందించి వారికి అండగా నిలబడే కార్యక్రమాలను సంఘం చేస్తోందని కొనియాడారు.

ఈ సందర్భంగా బలిజభ్యుదయ సేవా సంఘం సభ్యులు శ్రీ సుధాకర్ ని, ఏ.కే మూర్తిని, అన్నదాన ధర్మకర్త ఆకుల గజేంద్ర ప్రసాద్ ని, లీగల్ అడ్వైజర్ లక్ష్మీపతిని, మాజీ అధ్యక్షులు పి జె సి బాబుని ముఖ్య అతిథులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి, పలమనేరు నియోజకవర్గంలోని వివిధ రంగాలలో సేవలందించినటువంటి సీనియర్ సిటిజన్స్ ని సన్మానించడం 15 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు మాజీ శాసనసభ్యులు ఏ.ఎస్ మనోహర్, తిరుపతి మాజీ శాసనసభ్యులు శ్రీ ఏ మోహన్,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్, మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం,ఆకుల గజేంద్ర ప్రసాద్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, చిత్తూరు బలిజ సంఘం అధ్యక్షులు ఓఎం రామదాసు, నానబాల లోకేష్, పోతపోల రామ్మూర్తి, రమేష్, పూల వేణుగోపాల్ మదనపల్లి నుండి బిపిఎల్ విజయ్ కుమార్, ఆంజనేయ కుమార్, భాస్కర్, పుంగనూరు నుండి నానబాల గణేష్, పూల త్యాగరాజు, నానబాల మణి, ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్, పుత్తూరు నుండి గోపి రాయల్, చౌడేపల్లి నుంచి రెడ్డి ప్రసాద్, బలిజ అభ్యుదయ సేవా సంఘం గౌరవాధ్యక్షులు ఏం.సుధాకర్, అధ్యక్షులు రూపేష్, ప్రధాన కార్యదర్శి దైవప్రసాద్, ఉపాధ్యక్షులు అక్కంగారి కిరణ్ కుమార్, జిల్లేడు అరుణ్ ,ఏ.కే మూర్తి,కంచి లక్ష్మీపతి, గాజుల చంద్ర, కోటీశ్వరులు, సుబ్బ నాగయ్య, చెంచు రెడ్డి,నరసింహులు, సిద్దయ్య, తావడపల్లి శంకరయ్య, లక్ష్మీపతి, సారాయి చంద్ర, ముని రాజులు, రమణ, గణేష్, పుష్పాల వెంకటేష్, పలమనేరు ఏఎంసి వైస్ చైర్మన్ పసుపులేటి దిలీప్, యాజమాన్యం శ్రీధర్, కందాల నరేష్, అక్కంగారి హేమంత్, రాగిపాళ్యం రవి, పసుపులేటి శ్యామ్ కుమార్, సుదర్శన్ బాలాజీ, రంగా కేఫ్ శివ, డాక్టర్ జనార్దన్, గోవర్ధన్, హరీష్, అక్కంగారి సతీష్, అక్కంగారి రాజేష్, పగడాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - వాడవాడలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు వాడవాళ్లలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వివరాలు ఇలా ఉన్నాయి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో గణతంత్ర దినోత్సవాలు వేడుగ్గా నిర్వహించారు. తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ శివరామ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహశిల్దార్ శివరామ వెంకటసుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కొండారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు స్థానికులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అమర్నాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే చంద్రగిరి పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ కుమార్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పోలీసులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అరుణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆస్పత్రి సిబ్బంది వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జండాకు వందనం చేశారు. స్వమాక్స్ కార్యాలయంలో స్వమచ్ సీఈఓ సంగీతం విశ్వనాథం జాతీయ జెండాను ఎగరవేశారు. తొండవాడ సమీపంలోని మదర్స పాఠశాలలో కరస్పాండెంట్ అజిత్ జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాల్లో ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు పలు పోటీలను పెట్టి బహుమతులను అందజేశారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలు ప్రదర్శనలు చేశారు.

## ఉత్తమ సర్కిల్ ఇనస్పెక్టర్ గా పరుశురాముడు



**బైరెడ్డిపల్లి :** మండలం లో యస్ ఐ గా పని చేస్తూ, పలమనేరు రూరల్ సిఐ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పరుశురాముడు కు ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అవార్డు ఇవ్వడం జరిగింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ తుషార్ డ్యూడి, కలెక్టర్ సుమిత్ కుమార్,ఎమ్మెల్యే మురళీమోహన్, జగన్మోహన్ ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగినది. ఈ అవార్డు తనకు రావడం ఎంతో ఆనందదాయకమని సిఐ పరశురాముడు తెలియజేశారు.

## ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఘన స్వాగతం

### బిజెపి నేత డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి దర్శనార్థం విచ్చేసిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని తిరుపతి విమానా శ్రయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్ , బిజెపి సీనియర్ నాయకురాలు కండ్రిగ ఉమా లతో తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీ కలంకారి వస్త్రంతో సత్కరించి స్వాగతం పలికారు.

## డిప్యూటీ తహసిల్దార్ సురేంద్ర కు ప్రశంసా పత్రం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** పౌరసరఫరాల శాఖలో డిప్యూటీ తాసిల్దారుగా సురేంద్ర కుమార్ అందించిన సేవలకు గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సోమవారం పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా చంద్రగిరి పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న దాసరి సురేంద్ర కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. డీటీ సురేంద్ర కుమార్ కు పలువురు అధికారులు, ఉద్యోగులు, అభినందనలు తెలిపారు.

## "చిత్తూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పలమనేరు మార్కెట్ యార్డు సెక్రెటరీ వి. సంజీవ్ కుమార్"

**పలమనేరు మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ దూదే, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చేతుల మీదుగా మెరిట్ ప్రశంసా పత్రాన్ని పలమనేరు ఏఎంసీ సెక్రెటరీ వి. సంజీవ్ కుమార్ అందుకోవడం జరిగింది. ఈ అవార్డు రావడానికి తనకు ఎంతో ప్రోత్సహించిన ఎమ్మెల్యే యన్. అమర్నాథ్ రెడ్డి కి మరియు పాలకవర్గ సభ్యులందరికి ఏఎంసీ సెక్రటరీ వి.సంజీవ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు రావడానికి ఎంతో సహాయ సహకారాలు అందించిన శాఖాధికారులకు మరియు తోటి కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అధికారిగా కుప్పం డీఎస్పీ పార్థసారథి



**కుప్పం,మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుప్పం డీఎస్పీ పార్థసారథి ఉత్తమ సేవలు గాను ప్రశంసా పత్రం అందుకున్నారు. చిత్తూరులో జరిగిన వేడుకల్లో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ దూడీ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న డీఎస్పీ పార్థసారధికు స్థానికులు, ప్రజా ప్రతినిధులు , నాయకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటినగరం :** జాతీయ జెండాను సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ ఆర్ లతా బాలాజీ జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ దేశ నాయకులు గురించి రాజ్యాంగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి చంద్రమౌళి పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగరాజు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ విజయ్ కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనంజయవర్మ, డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, ఐటిఐ ప్రిన్సిపల్ ఆనంద్ పొలిటిషన్లో ఎస్ఐ తేజస్విని ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగరవేశారు. ఏడిఈ కార్యాలయంలో చంద్రబాబు ఆర్ఎస్ కార్యాలయంలో రేంజర్ వెంకటసుబ్బయ్య, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఆర్ మద్రి శేఖర్ లక్ష్మీనరసింహ కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో 700 అడుగుల జాతీయ జెండాను పురవీధులలో ఊరేగించారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాంతిపురం మేజర్న్యూస్** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో ఉదయం మన జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో మార్చి ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ ఆజాద్ హుస్సేన్ విద్యార్థులకు మనకు స్వాతంత్ర్యం తీసుకురావడానికి పోరాడినటువంటి మహాత్మ గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ మరియు గొప్ప నాయకుల గురించి తెలియజేస్తూ, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన పరిణామాలు దానికోసం మనం ఏర్పాటు చేసుకున్న భారత రాజ్యాంగాన్ని గురించి రాజ్యాంగ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు.తర్వాత విద్యాలయంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ గౌరవ అతిథులు విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ పార్థివులు కె.ప్రతాప్ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అందరికీ స్వీట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# వండర్ కిడ్స్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** అవిలాలలోని వండర్ కిడ్స్ యాక్టివిటీ బేస్డ్ స్కూల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ వేడుకలకు పాఠశాల చైర్మన్ రవికుమార్ నాగిశెట్టి పాల్గొని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు 77 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించి జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలను అద్భుతంగా చాటిచెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరి మనసులను ఆకట్టుకున్నాయి. వండర్ కిడ్స్ విద్యార్థులు అద్భుతమైన కటాలు, టైల్ బ్రేకింగ్, బ్రిక్ బ్రేకింగ్ వంటి సాహసోపేత ప్రదర్శనలు చేసి ప్రేక్షకుల నుంచి ఘనమైన ప్రశంసలు అందుకున్నారు. చిన్నారులు పెద్ద సంఖ్యలో వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పాల్గొని వారి త్యాగాలను స్మరింపజేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాళ్ళబూదుగూరు పంచాయతీ కార్యాలయంలో కోలాహలంగా వేడుకలు



**శాంతిపురం మేజర్ న్యూస్** మండలం అంతటా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు పలువురు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేశారు. రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ ఐ నరేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. రాళ్ళబూదుగూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న గణేష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలకు చాక్లెట్లను పంచిపెట్టారు. మండలంలోని అన్ని పంచాయతీ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సచివాలయ ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ మురుగేష్,నాయకులు ఆర్ ఎస్ మనీ, రెస్కో డైరెక్టర్ బసవరాజు,మాజీ కో ఆప్షన్ వార్డు మెంబర్ వాజిద్, ఫరూఖ్,రామప్ప, గోపినాథ్ మరియు అధికారులు సచివాలయ సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకున్న అధికారులు



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతీపురం మండలము నందు పనిచేయుచున్న ఆరు మంది ఉత్తమ అధికారురులు తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచినందులకు గాను సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవము సంధర్భముగా చిత్తూరు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. వీరిలో నాగేంద్ర కుమార్, మండల ఇంజనీరు(పంచాయతీ రాజ్), ఎన్ ఆరిఫ్ బాషా, డిజిటల్ సహాయకులు,రాఘవేంద్ర, సంక్షేమ సహాయకులు, ఉదయ్ కుమార్, సంక్షేమ సహాయకులు, శివాజి ఇంజనీరింగ్ సహాయకులు, కిషోర్ కుమార్ జూనియర్ సహాయకులు(రెవెన్యూ)లు వున్నారు. అవార్డు గ్రహీతలు ఎక్కువ మంది శాంతీపురం మండలమునకు చెందినవారే ఎంపిక కావడం సంతోషకరముగా వుందని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మరియు తహశిల్దారు ప్రకాష్ తెలిపారు. వీరికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని ఆక్షాక్షించారు.

## ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన పవిత్ర గ్రంథం "మన రాజ్యాంగం

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి



**సత్యవేడు మేజర్ న్యూస్:** ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన పవిత్ర మన రాజ్యాంగమని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు, పంచాయతీ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి సమక్షంలో ఎంపీడీవో చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుమునుపు అంబేద్కర్,గాంధీ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శరవన,ఎంపిటిసి షీల, డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం,పరిపాలనాధికారి త్రివిక్రమరావు,ఎంఈఓ రవి,మండల పరిషత్ ఏఈ ఇబ్రహీంఖాన్,విద్యుత్ శాఖ సిబ్బంది చంద్రబాబు, స్వామిదాస్, మురగయ్యా,బాబు, కుప్పయ్య, టిడిపి నాయకుడు మురళి( చికెన్ చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మండల టాపర్‌కు.. రూ: 10000 అందిస్తా..?

**కార్వేటినగరం, మేజర్న్యూస్:** విద్యార్థుల మధ్య జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందిని, 10 పరీక్షలలో మండలానికి టాపర్గా నిలిచిన విద్యార్థికి పదివేల రూపాయలు అందిస్తానని పూర్వ విద్యార్థి, సుబ్రమణ్య స్వామి ఆలయ డైరెక్టర్ర య ర్రగోటి రాధాకృష్ణ యాదవ్ అన్నారు. డిఎం పురం ఉన్నత పాఠశాలలో సోమవారం య ర్ర గోటి రాధాకృష్ణ యాదవ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, దూరం చేస్తుందని, ఎంత చదివితే అంత ఆస్తి రావడానికి అవకాశం ఉంటుందని, అందుకే ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. పూర్వపు పాఠశాలలో 16 కేజీల కేక్ ను కట్ చేసి గురువులకు, విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం నాద ముని రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో రాధాకృష్ణ యాదవ్ కు అతని ఫోటో ఉన్న మెమెంటోను అందించారు. రాధాకృష్ణ యాదవ్ గురువులను హెచ్ఎం నాద ముని రెడ్డిని ను ఘనంగా సన్మానించారు. రాధాకృష్ణ యాదవ్ 5000 రూపాయలు పాఠశాలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి కృష్ణ యాదవ్, కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్యా చంద్రశేఖర్, గ్రామ పెద్ద సోమ సుందరం పిల్లే, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దేశభక్తిని ఇనుమడింప చేసేలా చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, పిరమిడ్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, కలయివాని, బొజ్జ రాములు, రవి, రంజిత్ కుమార్, రాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శక్తి పీఠంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలో గల శ్రీ శక్తి పీఠము నందు ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్యామలా దేవి నవరాత్రోత్సవములు. స్థానిక శ్రీ శక్తి పీఠము నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి రమ్యానంద భారతి మహా స్వామిని వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజ్య మాతాజీ వారు త్రివర్ణ పతాకం ఎగరవేసి వందనం సమర్పించి, చిన్నపిల్లలకు, భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. శ్రీ శ్యామల నవరాత్రోత్సవములలో భాగముగా ఈరోజు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, అనంతరం మహా శ్యామల హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేశము నలుమూలల నుండి విదేశాల నుండి భక్తులు పాల్గొన్నారు. భక్తులు అందరికీ తీర్థప్రసాదాలు అన్న ప్రసాదము అందజేశారు.



## రిపబ్లిక్ క్లబ్ చైర్మన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , శ్రీకాళహస్తి పట్టణం రిపబ్లిక్ క్లబ్‌లో 77వ రిపబ్లిక్ డే వేడుకలను రిపబ్లిక్ క్లబ్ చైర్మన్ డాక్టర్ బిజే ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జెండాని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు రిపబ్లిక్ క్లబ్ సభ్యులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఆర్ఐగా ప్రశంసా పత్రం అందుకున్న నరసింహులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆర్ఐగా పనిచేస్తున్న నరసింహులు ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్గా ఎంపికయ్యారు. సోమవారం కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా నరసింహులు ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల రెవెన్యూ విభాగం లో సేవలు అందించడమే కాకుండా, ప్రజా సమస్యలను అప్పటికప్పుడు నివృత్తి చేస్తూ ప్రజా సేవలో పాల్గొన్నారు. కార్వేటినగరం మండలరెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న నరసింహులు చిత్తూరు నరసింహ పత్రాన్ని అందుకోవడంపై తాసిల్దార్ కే.నాగరాజు, డిటిలు సరూప రాణి లోకేష్ రెవిన్యూ సిబ్బంది వర్షం వ్యక్తం చేశారు. అలాగే దళితర శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




## వేదిక్‌లో గణతంత్ర వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ప్రొఫెసర్ ఆచార్య రాణీ సదాశివమూర్తి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేద విద్యార్థులచే చేసిన గౌరవ వందనం స్వీకరించారు. రిజిస్టర్ భాస్కరుడు మాట్లాడుతూ ఎందరో మహానుభావు లు పోరాటపలితంగానే రాజుగారి స్వాతంత్రం లభించిందని తెలిపారు. విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో నక్షత్రవనం, శిలావనం మొదలైన అనేక ఓషధి వనములను ఏర్పాటు చేశామని, సమాజానికి దీనివలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాన్ టీచింగ్ ఉద్యోగులు 15 మంది ఉత్తమ ఉద్యోగి ప్రతిభ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ బ్రహ్మశ్రీ గోళి సుబ్రహ్మణ్య శర్మ, సంయోజకులు డా. పి.నీలకంఠం డీన్లు పీ ఆర్వో డా.టి. బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టరుచేతుల మీదుగా అవార్డు అందుకున్న అధికారులు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతీపురం మండలము నందు పనిచేయుచున్న ఆరు మంది ఉత్తమ అధికారురులు తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచి నందులకు గాను సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవ ము సంధర్భముగా చిత్తూరు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డు లను అందుకున్నారు. వీరిలో నాగేంద్ర కుమార్, మండల ఇంజనీరు(పంచాయతీ రాజ్), ఎన్ ఆరిఫ్‌బాషా, డిజిటల్ సహాయకు లు, రాఘవేంద్ర, సంక్షేమ సహాయకులు, ఉదయ్ కుమార్, సంక్షేమ సహాయకులు, శివాజి ఇంజనీరింగ్ సహాయకులు, కిషోర్ కుమార్ జూనియర్ సహాయకులు(రెవెన్యూ)లు వున్నారు. అవార్డు గ్రహీతలు ఎక్కువ మంది శాంతీపురం మండలమునకు చెందినవారే ఎంపిక కావడం సంతోషకరముగా వుందని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్, తహశిల్దారు ప్రకాష్ తెలిపారు. వీరికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని ఆక్షాక్షించారు.



## ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదే : కడ పీడీ






**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అతిపెద్ద మహోన్నత రాజ్యాంగం మనదేనని, దీన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని దేశ ప్రజలు సదా స్మరించుకుంటారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పీడీ వికాస్ మర్మత్‌లు పేర్కొన్నారు. కుప్పం కడ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని కడ పీడి వికాస్ మర్మత్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదేనని, అలాంటి ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధ పాలనకు అంకురార్పణ జరిగిన రిపబ్లిక్‌డే భారత పౌరులందరికీ పండుగ రోజన్నారు.రాష్ట్రాల సమాఖ్యగా వర్ధిల్లుతున్న భారత దేశంలో ఫెడరల్ స్ఫూర్తి పరిఢ విల్లుతూ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా పాలన సాగినప్పుడే సంక్షేమం పరిఢవిల్లి, దేశం మరింత గా ప్రగతిపథంలో పయనిస్తుందని ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, ఆర్డీవో శ్రీనివాసరాజు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్య లక్ష్మి త్రిలోక్, బిజెపి ఇంచార్జి తులసీనాథ్, జనసేనా పార్టీ ఇంచార్జీ నరేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, కౌన్సిలర్ జిమ్ దాము, మాజీఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, డైరెక్టర్ ఇర్ఫాన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఐ మురళీకృష్ణకు ఉత్తమ సేవ అవార్డు

**తడ/సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎం మురళీకృష్ణ ఉత్తమ సేవ అవార్డు దక్కింది. సోమ వారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన గణతంత్ర



దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పని చేసినందుకు జిల్లా ఎస్పీ సుబ్బరాయలు, కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఎం.మురళీకృష్ణ ఉత్తమ సేవ అవార్డును అందు కున్నారు. సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలో విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకున్యాయం చేకూర్చే దిశగా ఎం మురళీకృష్ణ నిబద్ధతతో పనిచేస్తున్నారని తడ, సూళ్లూరుపేట శ్రీహరికోట ప్రజలు, ప్రముఖులు ప్రశంసించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ముందుండి పనిచేస్తున్న సి మురళీకృష్ణను "శభాష్" అంటూ పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు అభినందనలు తెలిపారు.



## మిన్నంటిన గణతంత్ర వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం గణతంత్ర వేడుకలతో సందడిగా మారింది. దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్?సీపీ మండల నాయకులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల జాతీయ పతాకం రెపరెపల సవ్వడి మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ విద్యార్థులు పాడిన జాతీయ గీతాలు, దేశభక్తి గేయాలు అందరినీ అలరించాయి. భారత రాజ్యాంగ విశిష్టతను, దేశ చరిత్రను కొనియాడుతూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు ఆలోచింపజేశాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా సాగిన ఈ వేడుకల్లో నాయకులు మాట్లాడుతూ.. యువత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెనుమూరు....మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా మండల పరిధి లో గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో, సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్? కార్యాలయం వద్ద ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాల యంలో శ్రావణ్ కుమార్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటనరసింహ, విద్యుత్ కార్యాల యంలో తులసి ప్రసాద్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధిహామీ కార్యాలయంలో గుణ శేఖర్, వెలుగు కార్యాలయంలో చిరంజీవి, సామాజిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి శ్రీధర్‌బాబులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం పెనుమూరు లోని శ్రీ తిరుమల ఆదర్శ విద్యా భవన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు అల్లరించారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ జి నేతృత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీ యులతోపాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఫలం ఉన్నదన్నారు. ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలాపించి విద్యార్థులకు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువు రు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.







## యర్రావారిపాలెంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాసుదేవ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్, యర్రావారి పాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కళ్యాణ్ రెడ్డి, నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుమన్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్, ఎమ్మార్సీ లో ఎంఈవో బాలసుబ్రమణ్యం, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ లు జాతీయ జెండా ఎగురవేశారు.



## టిడిపి కార్యకర్త రాముడు మృతి

**కార్వేటి నగరం: మేజర్ న్యూస్:** మండల పరిధిలోనే గాజింకి పంచాయతీ గాజింకి గ్రామానికి చెందిన టిడిపి అభిమాని కార్యకర్త రాముడు ఆదివారంమృతి చెందారు సోమవారం రాముడు మృతి దేహానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు చంగల్ రాయ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అన్న వి రాజన్ సింగల్ విండో డైరెక్టర్ జనార్ధన్ రాజు సీనియర్ నాయకుడు గణేష్ రాజు, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నమలై,,సురేష్,రాజా నివాళులర్పించి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరెస్పాండెంట్ విద్యాప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మేరీ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో విద్యాప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మన దేశం తన 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది.1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ పవిత్ర దినాన్ని మనం గర్వంగా స్మరిస్తాం అంటూ,ఈ రోజు మన దేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన 1947 తర్వాత,పూర్తి గణతంత్ర రాజ్యంగా మారిన దినం. డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహానుభావులు రూపొందించిన మన రాజ్యాంగం న్యాయం, సమానత్వం,స్వేచ్ఛ అనే మూలాలను బలపరుస్తుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు పలు వేషధారణాలతో అలరించారు.
అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచి పెట్టారు.



## తెలుగు గంగా కాలవలో గుర్తుతెలియని ఆడ మనిషి శవం లభ్యం

**తొట్టంబేడు మేజర్ న్యూస్:**
తొట్టంబేడు మండలం కల్లిపూడి గ్రామానికి దగ్గరగా తెలుగంగ కాలువ సబ్ కెనాల్ లాకర్ల వద్ద ఒక గుర్తు తెలియని ఆడశవం వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు ఉండి, సదరు కాలువ నీటిలో శవం బోర్ల పడి ఉన్నదని కల్లిపూడి గ్రామస్తులు ఫోన్ ద్వారా తెలియజేయగా, అంతట సదరు కాలువ వద్దకు వెళ్లి నీటిలో ఉన్న శవమును బయటకు తీసి, శవము ఆచూకీ కొరకు చుట్టు పక్కల విచారించగా, ఎలాంటి వివరాలు తెలియనందున శవమును శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ మార్చురికి తరలించడం అయినది, మాధురి గోల్డ్, శ్రీకాళహస్తి పర్సు ఒకటి దొరికింది. 460 రూపాయలు డబ్బులు కలవు. ఒక్కో చేతికి ఒక్కో ఇత్తడి రంగు గాజు కలదు, చెవులకు బంగారు వర్ణం కమ్మలు కలవు, ఈ ఆడ శవం ఆచూకీ తెలిసినవారు తొట్టంబేడు పోలీసులకు సమాచారం తెలుపగలరు అని తెలిపారు.

## గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ ఉత్తమ సేవ అవార్డు

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేత

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామ్మోహన్ ఉత్తమ సేవలకు గాను జిల్లా స్థాయి అవార్డును సొంతం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ అవార్డును స్వీకరించడం గమనార్హం. ప్రజా భద్రత పరిరక్షణలో, శాంతి భద్రతల నిర్వహణలో, నేర నియంత్రణలో ఎస్ఐ రామ్మోహన్ చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథాన్ని గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. విధి నిర్వహణలో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూనే, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఇలాంటి బాధ్యతాయుతమైన అధికారుల సేవలు ప్రజలకు మరింత భద్రత, నమ్మకాన్ని కల్పిస్తాయని అన్నారు. ఎస్ఐ రామ్మోహన్ మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అవార్డు అందుకున్న ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల సేవే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**– సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**



**ఓజిలి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలని చట్టాల పై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని . స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విద్యార్థులకువివరించారు.నేటి బాలలే రేపటి పౌరులు – దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలక పాత్ర పోషిస్తుంది విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. సోమవారం ఓజిలి మండలంలోని చిలమను చేను హైస్కూల్?లో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారు మనకు కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను కాపాడాలి. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహను కూడా పెంపొందించుకోవాలి" అని సూచించారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె తిలకించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ గున్నం సేవా ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, ఎంఈఓ శైలజ, డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రొంపిచెర్ల మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో, బస్టాండ్ ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, బొమ్మయ్య గారి పల్లి, బండకింద పల్లి సచివాలయాల వద్ద జాతీయ జెండా ను ఎగురవేశారు. రొంపిచెర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి, రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి జెండాను ఆవిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని కోరారు. రొంపిచెర్ల పోలీస్ స్టేషన్?లో ఎస్ఐ మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ ఉష లు జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు.బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వల్లిపాగు ధనంజయ జాతీయ జెండాను ఆవిష్కరించి, డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన సేవలను స్మరించారు. విద్యావేత్త డాక్టర్ టి రఘునాథ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షులు ఓబులేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఉద్యోగి మహమ్మద్ ఆసిఫ్ కు పురస్కారం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీలో రెవిన్యూ ఆఫీసర్ (ఆర్.ఓ)గా పనిచేస్తున్న జీ.మహమ్మద్ ఆసిఫ్ కు ఉత్తమ పురస్కారం లభించింది.చిత్తూరులో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,చేతుల మీదుగా సోమవారం జీ.మహమ్మద్ ఆసిఫ్ పురస్కారాన్ని అందుకున్నారు. తాడిపత్రి నుండి పది నెలల క్రితం బదిలీ పై ప్రమోషన్ మీద కుప్పంకు వచ్చిన ఈయన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాలతో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపడంతో ఈ అవార్డుకు ఎంపికయ్యారు.ఇతనికి అవార్డు రావడం పట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.





## యర్రావారిపాలెం ఏపీఎం కు ఉత్తమ ఏపీఎంగా ప్రశంసాపత్రం

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండల మహిళా గ్రామ సమాఖ్య ఏపీఎం తిరుమల రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో ఈ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మహిళా సంఘాల బలోపేతం కోసం కృషి చేశారు. పీఎం ఈజీపీ గ్రౌండింగ్ చేయడంలో మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపారు. రైతులు మునగ సాగు చేసుకుంటే మునగ ఆకు పౌడర్ తయారు చేసి ఎగుమతి చేసే విధంగా యూనిట్ నెలకొల్పడానికి కృషి చేశారు. వీటిని గుర్తించిన జిల్లా స్థాయి అధికారులు ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం తిరుమల రాజు మాట్లాడుతూ పీఎం ఈజీపీ గ్రౌండింగ్, మునగాకు తయారీ యూనిట్ నిర్మాణానికి గాను గుర్తింపుగా ఈ ఉత్తమ అవార్డు వచ్చిందని అన్నారు. ఈ ప్రశంసా పత్రం అందుకోవడం తనకు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

